




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 29 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 163 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం సమీక్ష



## ఆక్రమణల కూల్చివేతలపై వెనక్కి

# తగ్గేది లేదు

- -చెరువుల పరిరక్షణ తమ తొలి ప్రాధాన్యం
- -జన్వాడా లీజుకు తీసుకున్నామని అప్పుడు ఎందుకు చెప్పలేదు
- -పదేళ్లు మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు అనుమతులు తెలియవా
- -నా కుటుంబ కబ్జాలు ఉంటే నిర్భయంగా తెలియచేయండి
- -నాలాలను కబ్జా చేసిన నేతలను కెసిఆర్ సస్పెండ్ చేయాలి
- -హరీష్ రావు ముందుకు వస్తే చెరువలు పరిరక్షణ కమిటీ వేస్తా
- -మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,ఆగస్ట్28(అక్షరం న్యూస్):**
హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ‘ ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు‘ అని హెచ్చరించారు. ‘హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచేనని అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు తెలియదా అన్నారు.. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

ఏర్పాటుకు సంబంధించి భూమిపూజ
డిసెంబర్ 9నాటికి విగ్రహావిష్కరణ
పూజలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు



**హైదరాబాద్,ఆగస్ట్28(అక్షరం న్యూస్):**
తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు.

## హైదరాబాద్ చేరుకున్న కవిత

### ఘనంగా స్వాగతించిన పార్టీ శ్రేణులు

**హైదరాబాద్,ఆగస్ట్28(అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో బిఆర్ఎస్ శ్రేణులు గజమాలతో స్వాగతించారు. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్న కవిత దాదాపు ఐదున్నర నెలల తర్వాత హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు దగ్గర బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఫ్లెక్సీలతో ఆమెకు ఘనస్వాగం పలికారు. కవిత వెంట ఆమె భర్త అనిల్, కేటీఆర్, హరీశ్ రావు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఆమె నివాసానికి వెళ్లారు. లిక్కర్ స్కాం కేసులో ఈడీ, సీబీఐ కేసుల్లో ఆగస్ట్ 27న సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే..153 రోజులు జైల్లో ఉన్న కవిత 27న రాత్రి 8గంటల 10 నిముషాలకు



## వరంగల్‌లో గవర్నర్ పర్యటన

### ములుగు జిల్లాలో గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటన


**వరంగల్,ఆగస్ట్28 (అక్షరం న్యూస్):**
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. తొలుత ములుగు, జయశంకర్ భూపాల పల్లి జిల్లాల్లో పర్యటిం చారు. రామప్ప, కోట గుళ్లను సందర్శి ంచారు. లక్నవరం సరస్సును సందర్శించి, బోటు షికారులో తిరిగారు. అంతకు ముందు మం త్రలు సీతక్క, పొంగులేటి నాయ కులు, అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనం తరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ప్రసం గించారు. గవర్నర్ రాక సందర్భ ంగా భారీ ఏర్పాట్లు చేశారు.



## వేణుస్వామికి మహిళా కమిషన్

# నోటీసులు

### కమిషన్ తీరుపై హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్ట్28(అక్షరం న్యూస్):**
:వేణు స్వామికి నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వేణు స్వామిపై మహిళా కమిషన్ కు ఓ ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో మహిళా కమిషన్ వేణుస్వామికి నోటీసులు

## వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు

### గోశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

వేములవాడ,ఆగస్ట్28(అక్షరం న్యూస్):
తిరుమలలో లాగా వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో కోడెల రక్షణపై సీఎం ఆదేశాలతో





### ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం

## అధిక ప్రాధాన్యం

కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాల ఏర్పాటు
ఎపిలో ఓర్వకల్లు, తెలంగాణలో జహీరాబాద్‌లకు ఛాన్స్
కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

### బెంగాల్ తగలబడితే..

## మీకూ నష్టమే

అసోం తదితర రాష్ట్రాలను
హెచ్చరించిన మమత
రేపిస్టులకు ఉరిశిక్ష బిల్లును తీసుకు
వస్తామని ప్రకటన



# ఆక్రమణల కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు

ప్రస్తావించలేదు. నిర్మాణాలకు అధికారులే అనుమతి ఇస్తారు.. సర్పంచ్‌లు కాదని పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయనకు తెలియదా?నా కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తా. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోం అన్నారు. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళు వస్తున్నాయి.. అయినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యానించారు.ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజీవ్రాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ – బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. 'నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలకు సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ' కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందేనని సీఎం అన్నారు. నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. ' నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?' అని సీఎం పేర్కొన్నారు.

రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. 'హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోవాలని సేచించారు. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేడు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి.

# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు. అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి

విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.



## బెంగాల్ తగలబడితే..మీకూ నష్టమే

కోల్‌కతా,ఆగస్ట్28:కోల్‌కతాలో 31 ఏళ్ల వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సర్కార్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సాక్ష్యాత్తు కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే ప్రతిపక్ష పార్టీ బీజేపీ మమతా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. న్యాయం చేయాలని అక్కడి ప్రజలు చేస్తున్న ఆందోళనల్ని పోలీసులతో అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండటంపై బెంగాల్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇదిలా ఉంటే, తృణమూల్ విద్యార్థి విభాగం స్థాపించిన రోజుని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మమతా బెనర్జీ ప్రతిపక్షాలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌లో అశాంతి ఇతర రాష్ట్రాలకు కూడా తీవ్ర పరిణామాలు కలిగిస్తుందని హెచ్చరించారు. 'గుర్తుంచుకోండి బెంగాల్ తగలబడితే, అస్సాం,బీహార్,జార్ఖండ్, ఒడిశా, ఢిల్లీ కూడా తగలబడుతాయి' అని హెచ్చరించారు. శాంతిభద్రతల రక్షణలో మమతా బెనర్జీ విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న తరుణంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య వ్యత్యాసాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. 'కొందరు ఇది బంగ్లాదేశ్

అని అనుకుంటున్నారు, దయచేసి గుర్తుంచుకోండి, నేను బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాను, వారు మనలాగే మాట్లాడతారు, మరియు వారి సంస్కృతి మనది వలె ఉంటుంది, కానీ బంగ్లాదేశ్ ఒక ప్రత్యేక దేశం, మరియు భారతదేశం ప్రత్యేక దేశం' అని ఆమె చెప్పింది. పశ్చిమబెంగాల్‌లో ప్రశాంతతను తాము కోరుకుంటున్నామని మమతా బెనర్జీ అన్నారు. అత్యాచారాలకు పాల్పడే వారికి ఉరిశిక్ష పడాల్సిందేనన్నారు. వచ్చే వారంలోనే అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి, రేపిస్టులకు మరణశిక్ష పడేలా 10 రోజుల్లో బిల్లును ఆమోదిస్తామని తెలిపారు. బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఆయన ఆమోదించకుంటే రాజ్‌భవన్ ఎదుట బైఠాయింపు చేపడతామని చెప్పారు. 'బిల్లు ఆమోదించాల్సిందే. ఈసారి గవర్నర్ జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేరు' అని మమత స్పష్టం చేశారు. 'టీఎంసీ ఈవెంట్‌ను ఆర్‌జీ కర్ డాక్టర్‌కు అంకితం చేస్తున్నాం. మేము న్యాయం కోరుకుంటున్నాం. కానీ బీజేపీ ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది. వాళ్లు న్యాయం కోరుకోవడం లేదు. వాళ్లు కేవలం బెంగాల్‌ను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. బంద్‌కు మేము మద్దతివ్వం. బీజేపీ ఎన్నడూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కనీసం మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేయలేదు. 'నబన్నా అభియాన్ ర్యాలీ' ఫోటోలు చూశా. పరిస్థితిని సమర్ధవంతంగా అదుపు చేసిన పోలీసులకు నేను సెల్యూట్ చేస్తున్నాను' అని సీఎం అన్నారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార, హత్యా ఘటనతో ప్రమేయమున్న నిందితుడికి ఉరిశిక్ష పడాల్సిందేనని తాను పదేపదే చెబుతున్నట్టు తెలిపారు. కాగా, విద్యార్థుల నిరసన ర్యాలీపై పోలీసు చర్యకు నిరసనగా బీజేపీ 12 గంటల బంద్‌కు పిలుపునివ్వడంపై టీఎంసీ నేత, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. ఢిల్లీలో ఇంతకంటే పెద్ద నిరసన చేపడతామని బీజేపీని హెచ్చరించారు. ఉన్నావో, హత్రాస్, బద్లాపూర్ ఘటనలు జరిగినప్పుడు ఆ పార్టీ ఏమైందని అడిగారు. మహిళా భద్రత గురించి మాట్లాడే హక్కు వీరికెక్కడిదని నిలదీశారు. బీజేపీ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. బీజేపీ నిరసనలతో రోడ్లపైకి వచ్చిందని, అత్యాచార వ్యతిరేక బిల్లు తీసుకురమ్మని అమిత్‌షా, జేపీ నడ్డాను అడిగే దమ్ము వారికి ఉందా అని ప్రశ్నించారు. బీజేపీ అలాంటిదేదీ కోరుకోదని, ఎందుకంటే ఎక్కువ మంది రేపిస్టులు, గూండాలు, దుండగులు అక్కడే కనపడతారని విమర్శలు గుప్పించారు.

## ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

న్యూఢిల్లీ,ఆగస్ట్28: ఉత్పత్తి రంగానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయని, ఈ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశం బుధవారం జరిగింది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను మంత్రి వెల్లడించారు. తయారీ రంగానికి మరింత ఊతమిచ్చేలా దేశంలోనే కొత్తగా 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. 'రూ.28,602 కోట్ల పెట్టుబడితో 10 రాష్ట్రాల్లో 12 కొత్త పారిశ్రామిక కారిడార్ల ను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఓర్వకల్లు-కొప్పర్తి, తెలంగాణలోని జహీరాబాద్, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్-పాలి, ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా-పాటియాలా, మహారాష్ట్రలోని దిఘి, కేరళలోని పాలక్కడ్, యూపీలోని ఆగ్రా-ప్రయాగ్‌రాజ్, బిహార్‌లోని గయలో ఈ కారిడార్లను ఏర్పాటు చేయనున్నాం. ఈ ప్రణాళికలతో 10లక్షల మందికి నేరుగా ఉద్యోగాల కల్పన.. మరో 30లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఈ కారిడార్లు దాదాపు రూ.1.52 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయి' అని వివరించారు. 'కడప జిల్లా కొప్పర్తి లో పారిశ్రామిక హబ్ కింద 2,596 ఎకరాలను అభివృద్ధి చేస్తాం. దీని కోసం రూ.2,137కోట్లను ఖర్చు చేయనున్నాం. ఈ హబ్‌తో 54వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు (క్షసలజీజీ)లో 2,621 ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం రూ.2,786కోట్లు వెచ్చించనున్నాం. దీంతో 45వేల మందికి ఉపాధి అవకాశాలు అందుతాయి. వీటితో రాయలసీమకు లబ్ది చేకూరనుందని అన్నారు.

## సోషల్ మీడియాలో అభ్యంతరకర, జాతివ్యతిరేక పోస్టులు

### జీవితకాల శిక్ష విధించేలా కొత్త పాలజీ రూపొందించిన యూపి

లక్నో,ఆగస్ట్28: రాష్ట్రంలో సోషల్ మీడియా పాలసీలో భారీ మార్పులను యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ పాలసీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యుట్యూబ్‌తోసహా సోషల్ మీడియా వేదికలన్నిటికీ వర్తిస్తుంది. కొత్త పాలసీ ప్రకారం అభ్యంతరకర కంటెంట్‌ను పోస్టు చేస్తే కఠినమైన శిక్షలు ఉండడంతోపాటు ఇన్‌ఫ్లుయెన్సర్లకు భారీ ప్రోత్సాహకాలు కూడా ఉంటాయి. జాతి వ్యతిరేక కంటెంట్‌ను పోస్టు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. గతంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్‌కు చెందిన 6ఇ, 66ఎఫ్ కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మూడేళ్ల నుంచి యావజ్జీవ కారాగార శిక్షను విధించే విధంగా కొత్త పాలసీని ప్రభుత్వం రూపొందించింది. రాష్ట్ర సమాచార శాఖ రూపొందించిన ఉత్తర్ ప్రదేశ్ డిజిటల్ మీడియా పాలసీ, 2024ను యుపి క్యాబినెట్ మంగళవారం ఆమోదించింది. కొత్త పాలసీ ప్రకారం అశ్లీల లేదా కించపరిచే విధంగా ఆన్‌లైన్‌లో కంటెంట్‌ను పోస్టు చేస్తే నేరపూరిత పరువునష్టం కేసులు నమోదవుతాయి. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వి ఫార్మ్ పేరిట డిటిజిటల్ ఏజెన్సీని సృష్టించనున్నది. డిజిటల్ ప్లాట్‌ఫారాలపై వచ్చే ప్రకటనలతోపాటు వీడియోలు, ట్వీట్లు, పోస్టులు, రీల్స్‌ను కూడా ఇది పర్యవేక్షిస్తుంది. వీటితోపాటు సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫారాల ఇన్‌ఫ్ల్యూయెన్సర్లు, అకౌంట్ హోల్డర్లు, ఆపరేటర్లకు నిర్దిష్టమైన చెల్లింపుల పరిమితులను కొత్త పాలసీ విధించింది. ఎక్స్‌కు సంబంధించి గరిష్ఠంగా నెలకు రూ. 8 లక్షలు, ఫేస్‌బుక్‌కు రూ. 4లక్షలు, ఇన్‌స్టాగ్రామ్‌కు రూ. 3లక్షల చెల్లింపుల పరిమితిని ప్రభుత్వం విధించింది. యుట్యూబ్‌కు సంబంధించి వీడియోలకు నెలకు రూ. 8 లక్షలు, షార్ట్‌కు రూ. 7 లక్షలు, పాడ్‌కాస్ట్‌లకు రూ. 7 లక్షల చెల్లింపు పరిమితిని విధించింది. కొత్త డిజిల్ మీడియా పాలసీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర మంత్రి అనిత్ రాజ్‌భర్ తెలిపారు. జాతి వ్యతిరేక కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫారాలలో పోస్టు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. కొత్త పాలసీ నిరుద్యోగ సమస్యకు కూడా ఒక పరిష్కారాన్ని చూపిందని ఆయన చెప్పారు. నిరుద్యోగులకు ఇది మంచి అవకాశమని ఆయన తెలిపారు.

## హైదరాబాద్ చేరుకున్న కవిత

జైలు నుంచి విడుదల అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత.. న్యాయం గెలిచిందని..తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తనను ఇబ్బంది పెట్టిన వాళ్లకు వడ్డీతో సహా చెల్లిస్తానని చెప్పారు. 28న ఉదయం లిక్కర్ స్కాం కేసులో కవిత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు వర్చువల్ గా హాజరయ్యారు. సీబీఐ దాఖలు చేసిన చార్జ్ షీట్ పై విచారణ జరిగింది. క్వాలిటీ డాక్యుమెంట్స్ ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు. దీంతో తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది కోర్టు. విచారణ అనంతరం కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు బయల్దేరారు

## వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు

జారీ చేయగా.. దానిని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు నాగచైతన్య శోభితలకు లేని సమస్య మీకెందుకంటూ ఫిలిం జర్నలిస్టులను ప్రశ్నించింది. మహిళా కమిషన్ నోటీసులు చెల్లవంటూ కోర్టు తీర్పు వెలువరించింది. కాగా.. సెలబ్రిటీ ఆస్ట్రాలజర్ గా పలువురు సినీ రాజకీయ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల గురించి జాతకాలు చెప్పి ఫేమస్ అయిన స్వామి మీద ఇటీవల ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. నాగచైతన్య, శోభిత ఎంగేజ్మెంట్ జరిగిన కొద్ది గంటల్లోనే వాళ్లు 2027 వరకే కలిసి ఉంటారని తర్వాత విడిపోతారని అంటూ వేణుస్వామి ఒక వీడియో రిలీజ్ చేశారు.ఈ కామెంట్ల మీద తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ తో పాటు దాని అనుబంధ సంస్థ తెలుగు ఫిలిం డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ స్టేట్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరేళ్ల శారదను కలిసి ఫిర్యాదు చేశాయి. గతంలో కూడా ఆయన సినిమా రిలీజ్ ల గురించి, రాజకీయ ఫలితాల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసి అపహాస్యం పాలైన బుద్ధి రాలేదని ఇప్పుడు నాగచైతన్య శోభిత వ్యక్తిగత వ్యవహారాలను రోడ్డుకి ఈడుస్తూ చేసిన వీడియో గురించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ అంశం మీద వేణు స్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. తనకు నోటీసులు ఇవ్వడాన్ని హైకోర్టులో వేణుస్వామి సవాల్ చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు.. ఈ మేరకు తీర్పు వెలువరించింది.

## వరంగల్‌లో గవర్నర్ పర్యటన

ఇకపోతే ములుగు జిల్లాలో ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసు కుంటానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా గోవిందరావుపేట మండలం బుస్సాపురం గ్రామంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరానికి చేరుకొని ఆయన బస చేశారు. బుధవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి సరస్సులో గవర్నర్ స్పీడ్ బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలను తిలకించారు. తాను ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని గవర్నర్ వెల్లడించారు. అనంతరం సీతక్క మాట్లా డుతూ జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గవర్నర్ హామీ ఇవ్వడం చాలా అభినందనీయమని అన్నారు. గవర్నర్ పర్యటనకు సహకరించిన కలెక్టర్, పోలీసులు, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుగు ప్రయాణంలో గవర్నర్ ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా విషపురుగు కాటుకు గురైన కానిస్టేబుల్‌ను పరామర్శించారు. గవర్నర్ వెంట టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ఎస్పీ డాక్టర్ పి. శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

## రీజినల్ రింగ్ రోడ్డుపై సిఎం సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్28(అక్షరం న్యూస్):

జూబ్లీహిల్స్ నివాసంలో రీజినల్ రింగ్ రోడ్ (దక్షిణ భాగం) అలైన్‌మెంట్ పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. త్వరగా భూసేకరణ చేయడంతో పాటు, సర్వీస్ రోడ్లనిర్మాణం తదితర అంశాలను సిఎం చర్చించారు. దీనిని ప్రతిష్టాత్మకంగా సిఎం భావిస్తున్నారు. త్వరగా భూసేకరణ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

## వేములవాడలో శాశ్వత అన్నదానం ఏర్పాటు



గోశాల ఆధునీకరణ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో అత్యధికంగా భక్తులు వచ్చేది వేములవాడకేనని, పేదల పెన్నిధి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేద పండితులు, శృంగేరి పీఠా ధిపతులతో చర్చించి త్వరలోనే ఆలయ అభివృద్ధికి పునాదులు వేస్తామని రోడ్డు రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తాను రాజన్న భక్తుడినని తెలిపారు. రాబోయే కార్తీక మాసంలో నిత్యా న్నదానం చేయాలనే ఆలోచన ఉంది. తెలంగాణలో అత్యధింగా భక్తులు వచ్చే టెంపుల్ వేములవాడేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేను రాజన్న భక్తుడిని, దక్షిణ కాశి వేములవాడ అని అన్నారు. వేద పండితుల, శృంగేరి పీఠాధిపతుల అనుమతితో త్వరలోనే ఆలయ అభివృద్ధికి పునాదులు వేస్తామన్నారు. రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదానం చేయాలని ఆలోచన చేస్తామని.. తిరుమల లాగా శాశ్వత అన్నదానం ఏర్పాటు కోసం ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సీఎంకు చిరకాల జ్ఞాపకం కోసం నేను, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి శాశ్వత అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. కోడెల రక్షణపై సీఎం ఆదేశాలతో గోశాల ఆధునీకరణ చేస్తున్నామని.. భక్తుల సౌకర్యాల కోసం వసతి గదుల నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు.-- తెలంగాణ మంచి వర్షాలతో బాగుండాలని రాజన్నను వేడుకున్నానని అన్నారు. భక్తుల సౌకర్యార్థంవసతి గదుల నిర్మాణం చేస్తాం. తెలంగాణ రాష్ట్రం మంచి వర్షాలతో బాగుండాలని రాజన్నను వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## జన్‌ధన్ ఖాతాలకు పదేళ్లు

### ప్రజలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేశాం

### ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్28: దేశ ప్రజల సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' పథకానికి పదేళ్లు పూర్తయింది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సమ్మిళిత అభివృద్ధికి తోడ్పేందుకు రూపొందించిన ఎన్నో ఆర్థిక పథకాల్లో ఇదీ ఒకటి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం విజయవంతం చేసిన లబ్దిదారులకు అభినందనలు తెలిపారు. 'సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతో పాటు కోట్లాది మందికి.. ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవాన్ని అందించడంలో ఈ పథకం అత్యంత ముఖ్యమైంది. ఇది దేశ ప్రజల గౌరవం, సాధికారత, దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడింది' అని ప్రత్యేక పోస్టులో ప్రధాని పేర్కొన్నారు. దేశంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడటం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. 'మీలో చాలా మంది ముఖ్యంగా యువత.. ఈ పథకం ఎందుకు అంత ముఖ్యమైందని ఆలోచిస్తారు..? ప్రస్తుత పరిస్థితుల్లో అన్నింటే ముఖ్యంగా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండడం ఎంతో ముఖ్యం. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరకు దాదాపు ఎన్నో సామాన్య కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేవు. దీని వల్ల సామాన్యుల సొత్తు చోరీ గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. ఆర్థిక భద్రత లేకపోవడంతో ప్రజల ఆశలు కలలుగా మిగిలేవని అన్నారు. జన్‌ధన్ యోజన ప్రారంభించినప్పుడు.. దాని చుట్టూ ఉండే సమస్యలు, సందేహాలు నాకు ఇంకా గుర్తున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురావడం సాధ్యమవుతుందా..? అనే ప్రశ్నలు ఎదురయ్యాయి. కానీ, ఈ ప్రయత్నం మంచి మార్పునకు దారి తీస్తుందని నమ్మాను. 53 కోట్ల మందికి పైగా ప్రజలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఇది ఊహించని పరిణామం. ప్రస్తుతం ఈ ఖాతాల్లో డిపాజిట్ల బ్యాలెన్సు రూ. 2. 3 లక్షల కోట్లు. వీటిలో 65 శాతానికి పైగా గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల వారు ఉండడం విశేషం. అంతేకాకుండా ఈ పథకం ద్వారా మహిళా సాధికారతను సాధించాం. దాదాపు 30 కోట్ల మందికి పైగా మహిళలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకురాగలిగాం' అని ప్రధాని పేర్కొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాలపై విస్తృత ప్రచారం
-తాగు నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టాలి
-ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ
-సెప్టెంబర్ 30 లోపు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి
-గ్రామాలలో డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్ల ఏర్పాటు
-ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస మౌలిక వసతులు కల్పించాలి
-ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు-28 అక్షరం న్యూస్**

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, వైరల్ జ్వరాలకు గురైన బాధితుల ఇండ్లు, కటికనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక, మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ధర్మారం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, త్రాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, రేషన్ సరఫరా, ఇందిరా మహిళా శక్తి మొదలగు పలు అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి రోజు చెత్త సేకరించి, దానిని సెగ్రిగేట్ చేయాలని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా ఉండేలా పర్యవేక్షించాలని, ఎక్కడైనా వచ్చే నీటి లీకేజీలు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వాయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని, మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఫ్యాన్, కుర్చీ విద్యుత్ సరఫరా లైట్లు మొదలగు మౌలిక వసతుల కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు.ధర్మారం మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు సెప్టెంబర్ 30 నాటికి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, మండల ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ డీఈ , మిషన్ భగీరథ డీఈ రోహిత్, ఎంపీడీవో, తహసిల్దార్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కామధేను గోశాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 28(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం నేత కాని వీధిలో ఉన్న కామధేను గోశాలలో హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఒకటి అని అన్నారు బాల బాలికలు శ్రీ కృష్ణుడు గోపీకల వేషధారణ తోసందడి చేశారు ఈకార్యక్రమంలో దుర్గం శ్రీ నిధీ తరుణ్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ పేర్క రమేష్‌కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 28 అక్షరం న్యూస్**

సీనియర్ జర్నలిస్టు సిటి కేబుల్ పెర్క రమేష్ మంగళవారం రోజున రాత్రి గుండె పోటుతో హఠాన్మరణం చెందడం జరిగింది వారి మరణ వార్త తెలుసుకొని బుధవారం రోజున ఉదయం పెద్దపల్లి పట్టణంలోని వారి నివాసానికి చేరుకొని స్వర్గీయ పెర్క రమేష్ భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పరామర్శించిన వారిలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు ఉన్నారు

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్
-టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై శిక్షణ


**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 28 అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , ఐజి ఆదేశాల మేరకు విపత్కర పరిస్థితులలో శత్రు మూకలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మావోయిస్టు కార్యకలాపాలను జరగకుండా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ఐ లకు టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ ,మ్యాపింగ్ పై పూర్తి అవగాహనా కొరకు ఒక్కరోజు తేది :28-0-8-2024 నా ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు నిష్ణాతులైన అర్మడ్ రిజర్వుడు అధికారుల చేత ఎస్ఐ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. ఫిజికల్ ఫిట్‌నెస్, ఆయుధ వినియోగం, అంబుష్, వెహికల్ అంబుష్, టాక్టికల్ మూమెంట్, పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతం మ్యాప్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలి,అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం లో మెళకువలతో పరిస్థితులకు అనుగుణంగా ఎలా వ్యవహరించాలి అన్నారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి అధికారులకు సూచించారు.




ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, ఆర్ ఐ ఆపరేషన్స్ , శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ వెంకటేష్, అనిల్, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య శిక్షణ తరగతులు తీసుకోవడం జరిగింది.

# యువతి వివాహానికి పుస్తెమెట్టలు అందజేత



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం హన్మంతునిపేటకు గ్రామానికి చెందిన మియాపురం రమేష్ భాగ్యలక్ష్మి రెండవ కుమార్తె దివ్య పెళ్లి సందర్భంగా మెడగొని శ్రీనివాస్ గౌడ్ పుస్తెమెట్టలు అందజేశారు. రమేష్ వృతి రీత్యా వడ్రంగి. ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే ఉండేది...బుధవారం నిమ్మనపెల్లి లోని లంబులాద్రి నరసింహ స్వామి ఆలయంలో వివాహం జరిగింది. ఈ కార్యక్రమంలో నూనె రాజయ్య, నూనె భూమయ్య,గుర్రం సతీష్ గౌడ్ , నాగులమల్యాల వెంకటచారి, కుడిక్యాల రాజయ్య, కుడిక్యాల సతీష్ గోటెముక్కుల మొగిలి పాల్గొన్నారు.

# దేశభాషలందు తెలుగు గొప్ప

-29 ఆగస్టు తెలుగు భాషాదినోత్సవం అందర్భంగా
-అయ్యప్ప సేవకుడు, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి.



**జ్యోతి నగర్, ఆగస్టు 28, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకష్ణదేవరాయలు చెప్పిన, చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా గతమెంతో ఘన కీర్తి కలవోడ అనే వేములపల్లి గీతం ఆలపించిన రోమాలు నిక్కొపొడుచుకుంటాయి అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి అన్నారు. గురువారం 29 ఆగస్టు తెలుగు భాషదినోత్సం సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేసారు. గిడుగు వెంకట శ్రీరామమూర్తి పుట్టిన రోజు సందర్భంగా ఆగస్టు నెల 29 నాడు తెలుగు మాతృభాషా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. తెలుగు భాష, భారతదేశంలో ఒకప్పుడు హిందీ తర్వాత అధికంగా మాట్లాడే రెండవ భాష, అయితే అది ఇప్పుడు 5వ స్థానానికి పడిపోయింది అని ఆవేదన వ్యక్తం చేసారు. తెలుగు మాట్లాడేవారు కరువయ్యారు , తెలుగు నేర్చుకునే వారు దూరమవుతున్నారు కనుక అమ్మని ఎంతగా ప్రేమిస్తామో, మాతృ భాషను కూడా అంతగా ప్రేమించాలని సూచించారు . తెలుగుభాష మన నిర్లక్ష్యంతో మరుగై పోతే ఆభాష మాట్లాడే జాతి కూడా కనుమరుగై పోయి సంస్కృతి సాంప్రదాయాలు కూడా కనుమరుగై పోతాయని అన్నారు. ఇప్పుడు ఎక్కువ మంది పిల్లలకు తెలుగు చదవడం, రాయడం రాదు అని తెలిపారు.ఇంగ్లీషుతోపాటు మన మాతృభాష తెలుగును కూడా నేర్చుకోవాలి దానికి ఇటు తల్లిదండ్రులు , అటు ప్రభుత్వాలు పూనుకోవాల్సిన అవసరం ఉంది అని సూచించారు.

ఈ తెలుగు దినోత్సవ సందర్భంగా మరొకసారి గిడుగు రామమూర్తి పంతులు గారిని గుర్తు చేసుకోవాలి ఆయన గ్రాంధిక భాష నుండి వ్యవహారిక భాషలోకి జనుల పలుకుబడి భాషలో రచనలు ఉండాలని పోరాడిన వ్యక్తి కనుక ఆయన పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు. గతంలో సంస్కృతాన్ని , ఇప్పుడు ఇంగ్లీషును మనపై రుద్దు తున్నారు అని అందుకే తెలుగులోనే మాట్లాడుదాం , తెలుగును కాపాడుకుందాం అని అయ్యప్ప సేవకుడు , యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి పిలుపునిచ్చారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు

**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 28 అక్షరం న్యూస్**




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ తెలియజేశారు. 14సం. నుండి 17సం. లోపు బాల బాలికలకు వేరు వేరుగా కబడ్డీ,కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి లోని ఇండియన్ మిషన్ హైస్కూల్ ఆవరణలో ఈ నెల 3వ తేది నుండి 6వ తేది వరకు జరుగు ఈ పోటీలలో పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరుగు పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మండల ఫిజికల్ డైరెక్టర్లు, సీఆర్పీ లు పాల్గొన్నారు.

# బావురుగోండ.గంగారం ప్రారంభించినా మరుగుదొడ్లును అందుబాటులోకి రాని వైనం..

- సీజనల్ వ్యాధులు సోకుతున్నా పట్టించుకోని గంగారం అధికారులు..
-మరుగుదొడ్లు తలుపులు కరువు పట్టించుకోని నాధుడే లేరా..

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /ఆగస్టు 28 (అక్షరంన్యూస్)**



గంగారం.బావురుగోండ లో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఇటీవల ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి గంగారం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో బావురుగోండ (కాస్ ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురావడం లేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా రెండు ప్రధాన రోడ్డు మీద ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటి తలుపులు తీయకపోవటంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే సిసి రోడ్లు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కాపులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం, కాపులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్, %దీ=వా% పార్టీ నాయకులు గోపు కవిత -శ్రీనివాస్ గార్లు, నల్లవెల్లి అశోక్ (మాజీ ఉపసర్పంచ్), మాజీ వార్డు సభ్యులు రాజేశ్వర్ రెడ్డి సింగిరెడ్డి గారు ,మ్యాదరవేణి చొక్కయ్యగారు ,తడవేని కుమార్ గారు మరియు తాడవేని రవి (%దీ=వా% యూత్ అధ్యక్షులు),వీరితో పాటు పలువురు %దీ=వా% పార్టీ నాయకులు బాణాల తిరుపతిరెడ్డి, బోడకుంట శంకర్, గోపాల్ రెడ్డి సంతోష్,గదాస్ మల్లేష్, బోడగుంట సదయ్య,బాలసాని నరేష్ గౌడ్, దాడి స్వామి,నల్లవెల్లి రమేష్ గార్లను శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ కార్యక్రమంలో కాపులపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవసాని చొక్కయ్య గారు, కాంగ్రెస్ నాయకులు పిట్టల స్వామి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అయేషా ఉస్మాన్‌ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 28 అక్షరం న్యూస్**



డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి,పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి...

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 28/అక్షరం న్యూస్...**

ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.డి.ఎ, సెర్ప్ అధికారులతో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేయాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు.మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలలో ఏర్పాటు చేసే మహిళా క్యా%శీ%టీన్ లను ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. ప్రజా రవాణా ఉన్నటువంటి స్థలాలలో, రద్దీ గల స్థలాలలో మహిళా క్యా%శీ%టీన్ ఏర్పాట్లు చేసేందుకు చొరవ తీసుకొంటే బాగుంటుందని, అదే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు,మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్,



కష్టం హైరింగ్ సెంటర్ వంటి 13 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డి.ఆర్.డి.ఏ జయశ్రీ, డి.పి.ఎం లు నళిని,శ్రీనివాస్, రాజు మెప్మా అధికారి విజయ, ఈ.డి.యం ప్రశాంత్ పాల్గొన్నారు.

# రైతు భరోసా, పంటల బీమా వెంటనే అమలు చేయాలి

### జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి..

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




**ఖమ్మం/ తల్లాడ ఆగస్ట్ 28 (అక్షరంన్యూస్)**

రైతు భరోసా, సమగ్ర పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై 4 మాసాలు అవుతున్నా ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయటంలో విఫలమైందన్నారు. పెట్టుబడులు అందక రైతులు ఆందోళన పడుతున్నారని, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన కిసాన్ సమ్మాన్ యోజన రైతులకు ఉపయోగపడకపోగా, కంపెనీలకు లాభాలు తెచ్చి పెడుతుందని, తెలంగాణలో సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించాలని ఆయన కోరారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు గ్రామాలే జ్వరాలు, నొప్పులతో కునారిల్లుతున్నాయని, హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య సేవలు విస్తృతపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.సత్తుపల్లిలో సిపిఐ (ఎం) జిల్లా మహాసభలుసిపిఐ (ఎం) పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ రెండో వారంలో సత్తుపల్లి పట్టణంలో జరుగుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటించారు. జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచటం, ప్రజా ఉద్యమాల రూపకల్పన ద్వారా ప్రజా పునాదిని పెంచే లక్ష్యంతో ఈ సభల్లో చర్చిస్తామన్నారు. దేశవ్యాపితంగా మహాసభల షెడ్యూల్‌ను పార్టీ కేంద్ర కమిటి ప్రకటించిందన్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో శాఖా మహాసభలు పూర్తిచేయాలని, అక్టోబర్‌లో మండలస్థాయిలో, డిసెంబర్ లోపు జిల్లా మహాసభలు, జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయని నున్నా వివరించారు.ప్రభుత్వాలు కుంటి సాకులతో రుణమాఫీని అమలు పరచటంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ మొదటి వారంలో రుణమాఫీ కోరుతూ పాదయాత్రలు చేయాలని నున్నా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పర్యటించి, పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్ట్ 28 (అక్షరంన్యూస్)**

బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల-వెంకటకోటయ్య ల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామ చిన్నమ్మ పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే అక్కడ నుండి యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారి మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హొటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు, మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన



వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు, కోలేటి ప్రభాకర్ రావు, నామ రామారావు, నామ సుధాకర్, రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు , ఉన్నం అప్పారావు , నన్నక నాని , బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లేడు కృష్ణయ్య గౌర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ, లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి, నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్)**

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా పిలుపునిచ్చారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నూతనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన సురక్షిత గ్రామ కార్యక్రమం అనే అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తున్నందుకు అభినందించారు . బాల్య వివాహాలను నిర్మూలించాలని చిన్న వయసులో బాల్యవాలు చేయడం వల్ల వచ్చే దుష్ప్రభావాలను వివరించారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూబాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ద్వారా అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ కిశోర బాలికలు యుద్ధ వయసులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రస్తుతం వచ్చే సీజనల్ వ్యాధుల గురించి పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, స్థానిక నాయకులు కళ్యాణ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ లక్ష్మ, స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత, అంగన్వాడి టీచర్లు నాగమణి , విజయలక్ష్మి ఆశ వర్కర్లు కుమారి రేణుక, గ్రామ దీపికలు సత్యవతి దుర్గ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో సహా రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఈరోజు 14 మందికి కళ్యాణ లక్ష్మి, 122 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా కొద్ది రోజులలో కొత్త రేషన్ కార్డులు, నూతన ఉద్యోగ నియామకాలు, ఇండ్లు లేని పేదలకు గృహ నిర్మాణాలను లాంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని



గాలికొదిలి అవినీతిమయం చేశారని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను సమర్థంగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇంకా ఎన్నో భవిష్యత్తులో పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల నిజమైన బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి ఎండివో రవీందర్, ఎస్ కే ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్,దమ్మాలపాటి సత్యం, పుచ్చకాయల వీరభద్రం గబ్రు నాయక్, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు,
ధనియాకుల హనుమంతరావు,గోపిరెడ్డి, దేవుళ్ళ రామకృష్ణ గోపి చారి, బానోతు నరసింహ నాయక్,శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, మాలోత్ బావ్ సింగ్, మాలోత్ మోహన్ సత్తిబాబు అర్రెం రవి,దొడ్డ వేణు బట్టు రమేష్, మండల ఎస్సై సాయి, ఆ రైలు మండల అధికారులు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం...




**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 28 (అక్షరం న్యూస్)**

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో అడుగు పెడుతున్నా విద్యార్థులకు గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శశికాంత్, పాలనాధికారి పారువెల్ల రామారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, వారి పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇట్టి వృత్తి పట్ల సమగ్ర విజ్ఞానం కలిగి ఉన్నట్లయితే కళాశాలలో జరిగే ప్రాంగణ నియామకాలలో తప్పకుండా వారు ఎంపిక కాబడుతారని తెలియజేశారు. కళాశాలలో ఎయిర్ కండిషన్డ్ కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ గ్రంథాలయం, కళాశాల బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు.చివరగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు అంకితం అవుతూ ఇతరత్రా కార్యక్రమాలలో పాల్గొనకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, 100% హాజరు కలిగి ఉండాలని, కళాశాల విద్యాబోధనే కాకుండా ఆ తర్వాత కూడా ప్రతిరోజు నాలుగు గంటలు సబ్జెక్టు చదివి స్వయంగా నోట్స్ తయారు చేయాలని, అవకాశం ఉన్నప్పుడల్లా లైబ్రరీలో కూర్చొని సబ్జెక్టు పరమైన బుక్స్ కాకుండా రిఫరెన్స్ బుక్స్ కూడా చదువుకోవాలని కోరారు.ఇలా అందరూ పాటించినట్లయితే అందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యతను నేను తీసుకుంటానని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో (500) మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు హాజరైనారు.కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శశికాంత్, మీడియా ఇన్చార్జ్ గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### ఐటిడిఏ పిఓబి రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగష్టు 28/ అక్షరం న్యూస్ :**

ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానికంగా ఉంటూ గిరిజనులకు తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం నాడు తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న మెడికల్ ఆఫీసర్లకు గిరిజన గ్రామాలలో వచ్చే వైరల్ జ్వరాలు మలేరియా డెంగ్యూ ఎనీమియా గురించి తీసుకోవలసిన ప్రత్యేక చర్యల గురించిఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వైద్య సిబ్బంది వారి పరిధిలోని గిరిజన గ్రామాలలో ఇంటింటికి తిరిగి గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గిరిజనులకు అవగాహన కల్పించాలని, డ్రైనేజీలలో కానీ బయట ఉన్న పాత సామాన్లలో కానీ నీరు నిలవ లేకుండా చూడాలని, అలాగే ఇండ్ల చుట్టూ పనికిరాని చెట్లు పిచ్చి మొక్కలు ఉంటే తొలగించే విధంగా చూడాలని, దోమలు ప్రబల కుండా దోమల మందు పిచికారి చేయాలని, అలాగే గ్రామంలోని పరిసరాలలో బురద ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు. అలాగే ప్రతి ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల జబ్బులకు సరిపడా మందులు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేసి తగినన్ని మందులు అందజేయాలని అన్నారు. గ్రామాలలోని చిన్నపిల్లల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రక్తహీనత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి వారికి తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందేలా చూడాలని అన్నారు. వైద్య సిబ్బంది మాత్రం అందరూ వారు పనిచేసే చోట తప్పనిసరిగా స్థానికత పాటించి 24 గంటలు గిరిజన కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి భాస్కర్, ఇమ్యునైజేషన్ అధికారి బాలాజీ, మలేరియా ప్రోగ్రాం అధికారి స్పందన, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, మరియు డాక్టర్లు శివకుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల తరహాలో వేములవాడలో నిత్యానదాన సత్రం....!

**ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తాం.**
**సత్రం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి.**
**వేగంగా దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు.**
**ఇప్పటికే బ్రేక్ దర్శనం అమలు చేస్తున్నం.**
**ఆలయ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు.**
**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనంలో రాష్ట్ర మంత్రి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**
**హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ.**





**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 28 (అక్షరం న్యూస్):** తిరుమల తరహాలో వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి భక్తుల సౌకర్యార్థం నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి మంత్రి బుధవారం రాగా, ఆయనకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రానున్న శ్రావణమాసంలో భక్తులకు నిత్యాన్న సత్రం అందుబాటులో తెచ్చేందుకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు. రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ ఆలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామివారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటునామని, ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. రాజన్న కోడెల సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తులకోసం బ్రేక్ దర్శనాన్ని అమల్లోకి తీసుకు వచ్చామని తెలిపారు. ఇప్పటిదాకా 1400 మంది భక్తులు దర్శించుకోగా, దాదాపు రూ. 15 లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. ఇప్పటికే 1500 కోడలు కలెక్టర్ అధికారులు తో కలిసి రైతులకు అందజేశామని తెలిపారు అలాగే కోడెల కోసం మూడు షెడ్లు నిర్మించామని, మరొకటి నూతనంగా నిర్మిస్తునామని వివరించారు. కోడెలకు దాణా, పచ్చి గడ్డి అందజేస్తున్నంది తెలిపారు. భక్తులకు వసతి కల్పించేందుకు గదులు నిర్మించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.. రానున్న రోజుల్లో వేములవాడ పట్టణాన్ని రాజన్న ఆలయాన్ని సమాంతరంగా అభివృద్ధి చేస్తామన్నారు..

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**: పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై శిక్షణ**






**జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఆదేశాల మేరకు విపత్కర పరిస్థితులలో శత్రు మూకలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మావోయిస్టు కార్యకలాపాలను జరగకుండా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ఐ లకు టాక్టీస్, ఫీల్డ్ క్రాఫ్ట్ మరియు మ్యాపింగ్ పై పూర్తి అవగాహనా కొరకు బుధవారం ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు నిష్ణాతులైన అర్మడ్ రిజర్వుడు అధికారుల చేత ఎస్ఐ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ....మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. ఫిజికల్ ఫిట్‌నెస్, ఆయుధ వినియోగం, అంబుష్, వెహికల్ అంబుష్, టాక్టికల్ మూమెంట్, పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతం మ్యాప్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలి,అవసరాన్ని బట్టి అనుసరించాల్సిన టాక్టికల్ ఆపరేషన్స్ వ్యూహం లో మెళకువలతో పరిస్థితులకు అనుగుణంగా ఎలా వ్యవహరించాలి అన్నారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, ఆర్ ఐ ఆపరేషన్స్ , శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ వెంకటేష్, అనిల్, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య శిక్షణ తరగతులు తీసుకోవడం జరిగింది.

## నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిప్రజలకు సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించాలి**
**-విద్యాసంస్థలకు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి -నీటి లీకేజిలను ఎప్పటికప్పుడు అరికట్టాలి**
**మిషన్ భగీరథ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-28 అక్షరం న్యూస్**
మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని పరిధిలో జనావాసాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. మిషన్ భగీరథ, ఇతర త్రాగు నీటి వనరుల ద్వారా జిల్లాలోని జనావాసాలకు త్రాగు నీటి సరఫరా చర్యలు, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి గ్రామానికి, జనావాసానికి ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా అవసరమైన మేర శుద్ధి చేసిన బల్క్ త్రాగునీరు సరఫరా పకడ్బందీగా జరగాలని గ్రిడ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత అంశంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాలలో సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను ల్యాబ్ లో పరీక్షించి రిపోర్ట్ రికార్డు చేయాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీరు సరఫరా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గ్రామాలు, ఇతర జనాలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరథ బల్క్ నీటిని ప్రతి ఇంటికి అందించేలా ఇంట్రా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సరఫరాలో నీటి లీకేజీలు మొదలగు ఇబ్బందులు ఏర్పడితే అందుబాటు నిధులతో మరమ్మత్తు పనులు త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రామగుండం ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ లో ఉచిత హెల్త్ క్యాంపు

**లిఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతాము : పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్.,**








**జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండము పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో బుధవారం ఉచిత హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ రామగుండం సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) హెల్త్ క్యాంపును ప్రారంభించారు. రామగుండం లైన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున్ కార్యదర్శి రమేష్ కోశాధికారి ఎల్లప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ దుమ్ము, దూళి, వెహికల్ పొల్యూషన్ కి గురి కావడం జరుగుతుంది అని అన్నారు. కావున ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాల విషయం లో జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన లయన్స్ క్లబ్ వారికీ పోలీస్ కమిషనర్ గారు కృతజ్ఞతలు తెలిపినారు. సిబ్బంది కి కంటి పరీక్షలు టెస్ట్, డెంటల్ సమస్యలు, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్, ఈసీజీ, అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యపరీక్షలు నిర్వహించారు. పోలీసు అధికారులు సిబ్బంది 300 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల సిపి గారు తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు, సిబ్బంది సిపి కి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సురేంద్ర, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్, ఆర్ఐ లు దామోదర్, మధు, శ్రీనివాస్, సంపత్, వామన మూర్తి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జోన్ చైర్మన్ కే రాజేందర్. సెక్రటరీ ఎల్లప్ప, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్స్ కె. లక్ష్మి ప్రసాద్ ఎండీ జనరల్ , కె. గోపి కృష్ణ, , శ్రీకాంత్ , నాగి రెడ్డి ఆర్థో, దుర్గ ప్రసాద్, , మల్లికార్జున్ డెంటల్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లగుంట పోచ లింగం మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరోగమన దిశలో గోదావరిఖని పట్టణ అభివృద్ధి

**- గోలివాడ ప్రసన్న కుమార్ , ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు...**




జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మంథని పెద్దపల్లి మంచిర్యాల పట్టణాల్లో అభివృద్ధిలో ముందుకు పోతుంటే గోదావరిఖని మాత్రం తిరోగమన దిశలో ఉంద ని నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న విమర్శించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ " రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలల కాలం అవుతుందని, ఎమ్మెల్యే గా గెలవక ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మొదలవక ముందు ఓపెన్ కాస్ట్ లు ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసారని, కానీ ఆ నాయకులే ఇప్పుడు రాష్ట్రంలో, నియోజకవర్గంలో, కార్పొరేషన్ లో అధికారంలో ఉన్నారని, గోదావరిఖని చుట్టుప్రక్కల ఉన్న పట్టణాలు మంథని, పెద్దపల్లి, మంచిర్యాల అభివృద్ధి లో ముందుకు పోతుంటే, గోదావరిఖని మాత్రం అభివృద్ధిలో తిరోగమనం దిశలో పోతున్నదని అన్నారు. గోదావరిఖని పట్టణానికి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గుదిబండలా తయారు అయ్యిందని, ఒకప్పుడు 50 మీటర్ల ఎత్తులో ఉన్న ఓపెన్ కాస్ట్ 60 మీటర్లు, 90 మీటర్లు, 120 మీటర్ల ఎత్తు వరకు పెంచడం జరిగిందని, ఇప్పుడు 150 ఎత్తు పెంచడానికి సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నారని, 150 మీటర్ల ఎత్తు వలన గోదావరిఖని పట్టణానికి అడ్డు గోడ కట్టినట్టు అవుతుందని, దీని వలన గోదావరిఖని పట్టణ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఓపెన్ కాస్ట్ వలన గాలిలో దుమ్ము దూళి చేరి ప్రజలు శ్వాసకోస సంబంధ వ్యాధులు, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేదల బతుకుల మీద, కష్ట జీవుల కడుపుల మీద బుల్డోజర్లు తోలుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకించిన సింగరేణి 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ గోదావరిఖని పట్టణాన్ని మింగేస్తున్న నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని, సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ లో వచ్చే మట్టిని మూసివేయబడ్డ ఓపెన్ కాస్ట్ లలో నింపాలని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ దిశగా ఆలోచన చేయాలని, 5ఇంక్లైన్ ఓపెన్ కాస్ట్ మీద పోరాటం చేయాలని, ఓపెన్ కాస్ట్ ఎత్తు పెంచకుండా చర్యలు తీసుకొని, ఓపెన్ కాస్ట్ ఎత్తును 60మీటర్ల ఎత్తు వరకు తగ్గించాలని, అంపశయ్య మీద ఉన్న గోదావరిఖని పట్టణానికి అభివృద్ధి ఊపిరిలూదాలని" అన్నారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువ నాయకులు మొలుగూరి మహేష్, ముజాహిద్, కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, మహిళా నాయకురాల్లు మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ, మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, బద్రి లక్ష్మీ, దండవేని రమాదేవి, గుంటి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గోదాం నిర్మాణంతో సాకారమైన కల

## : డైరెక్టర్ సోమ చంద్రయ్య

### భూమి పూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరామరావులి



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం అప్పన్నపేట ఆధ్వర్యంలో 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గోదాం నిర్మాణ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు తో కలసి చైర్మన్ చింతపండు సంపత్ సొసైటీ డైరెక్టర్లు బ్యాంక్ అధికారులు భూమి పూజ చేశారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లిగోదాం నిర్మాణంతో సాకారమైన కల:గోదాం నిర్మాణంతో తన కల సాకార మైందని వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ సోమ చంద్రయ్య అన్నారు. మా గ్రామంలో 95% రైతు కుటుంబాలే... కొన్ని 1.50 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాం... సీజన్లో సొసైటీ పరిధిలోని రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంటాయని రైతులకు ఎరువులపై భారం తగ్గనున్నదని సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక రైతుల ప్రయోజనాల కోసం గోదాం నిర్మించాలన్న తన కల సాకార మైందన్నారు. మన గ్రామానికి తలమానికంగా నిలిచే ఈ గోదాం నిర్మాణంతో పలువురికి ఉపాధి లభిస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు నిత్యవసర వస్తువులు కోసం సొసైటీ అభివృద్ధికి కృషిచేసి త్వరలో సూపర్ మార్కెట్ కూడా ఏర్పాటు చేసుకుందామని అన్నారు.గోదాం నిర్మాణానికి మంజూరు కు సహకరించిన వారికి కృతజ్ఞతలు గోదాం నిర్మాణానికి మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు గారికి సొసైటీ చైర్మన్ చింతపండు సంపత్ తోటి డైరెక్టర్లకు బ్యాంక్ అధికారులకు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 28(అక్షరం న్యూస్):**



గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన నాగిళ్ల యాదగిరి (50) మేస్త్రి పని చేసుకుంటూ జీవించేవాడు. యాదగిరి గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ, ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాకపోవడంతో, జీవితంపై విరక్తి చెంది ఈనెల 12 న వ్యవసాయ బావి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే ఆయన కుటుంబ సభ్యులు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు మృతుని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# అబిద్ పాషాను యువత ఆదర్శంగా తీసుకోవాలి....

## సామాజిక స్వచ్ఛంద సేవకులు దళిత రత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య .

**జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



యూరప్ దేశానికి ఉద్యోగరీత్యా వెళ్లి తిరిగి వచ్చిన కన్నాల మాజీ వార్డు సభ్యుడు ఆబిద్ పాషా ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సామాజిక స్వచ్ఛంద సేవకులు దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య అన్నారు. అభిద్ భాష ఇండియా తిరిగి వచ్చిన సందర్భంగా కన్నాలలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ నేటి యువత దూరమని వెళ్లకుండా చిన్నచిన్న పనులు చేసుకుంటూ ఇక్కడే ఉంటున్నారని దూర ప్రాంతాలకు వెళ్లి పని చేసి గ్రామ పేరు ప్రతిష్టలను . కుటుంబానికి తమ పిల్లలకు మంచి జీవితాన్ని అందించాలని అన్నారు. సామాజిక స్వచ్ఛంద సేవకులు దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య స్వీట్ తినిపించే శాలువా కప్పి సన్మానించి సత్కరించారు.

# మున్సిపల్ కార్మికులకు అన్ని ప్రయోజనాలను కల్పిస్తున్నాము.. నగర మేయర్





**జ్యోతి నగర్ ఆగస్టు 2 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మున్సిపల్ కార్మికులకు అందించే అన్ని ప్రయోజనాలను వర్తింప జేస్తున్నామని నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందికి బుధవారం రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పని ముట్లు , రక్షణ సామగ్రి , చెప్పులు , కొబ్బరి నూనె , బెల్లం , దుస్తులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి . హెచ్ , శ్రీకాంత్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్, ముస్తఫా , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీధర్ రావు, యాకయ్య , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ నెల 31 న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఐ టి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా గోదావరి ఖని చౌరస్తాలో స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్న%శీ%దున లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని మేయర్ , కమిషనర్ కోరారు.

# పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి ఆటల్లో ఎదగాలి..

## . రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అండగా ఉంటుంది... ఎమ్మెల్యే మక్కాన్సింగ్





**జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పట్టుదల కృషితో ఆటల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆకాంక్షించారు., బుధవారం రామగుండం ఎన్టిపిసి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లోస్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో హైదరాబాదులో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయ తలపెట్టారని అన్నారు, అంతేకాక రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పోటీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు, ప్రతి నియోజకవర్గ పరిధిలో క్రీడలను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియంలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షాప్ చైర్మన్ బాధ్యతలు చేపట్టి క్రీడలను ప్రోత్సహించా నని అన్నారు ,విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఎదగాలని అన్నారు, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు, బుధవారం జరిగిన క్రీడా పోటీలలో రామగుండం ఈస్ట్ రామగుండం వేస్ట్ జొన్ ల తోపాటు అంతర్గాం పాలకుర్తి మండలాలకు చెందిన బాల బాలికలు అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. కొద్దిసేపు ఎమ్మెల్యే క్రీడాకారులతో కబడ్డీ ఆట ఆడారు. విద్యార్థిని విద్యార్థులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో , ఎన్టిపిసి జెడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ జయరాజ్, జీడీకే బాలికల హై స్కూల్ హెడ్మాస్టర్ జింక మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ఆసిఫ్ పాషా మడిపల్లి మల్లేష్ పెద్దెల్లి ప్రకాష్ భరత్ గౌడ్ కిషన్ రెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదలకు అన్నదానం..

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 28 (అక్షరం న్యూస్):**

వేములవాడ పట్టణంలోని అఖిలభారత శ్రీ రాజరాజేశ్వరి, రేణుక ఎల్లమ్మ గౌడ్ నిత్య అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత,ప్రముఖ సినీ నటులు తల్వార్ సుమన్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వాహకులు నిర్వహించారు. నిరుపేదలకు, అనార్థలకు 250 మంది భక్తులకు అన్నదానాన్ని నిర్వహించి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో రాజన్న దర్శనానికి వచ్చే గౌడ కులస్తులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టి రాజన్న భక్తులు ఆకలి తీర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ నటులు సుమన్ జన్మదిన పురస్కరించుకొని అనార్థలకు, అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బలగం దేవయ్య గౌడ్ ,నేరెళ్ల నరేష్ గౌడ్, అభిమానులు కొండ్లెపు ముత్యం, కూర రవీందర్, కొత్తకోట విద్యాసాగర్, బొడిగె బాబు, డిటి హేమంత్ ,శ్రీధర్ ,రాజు ,అంజయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ అని చెప్పడం సోషనీయం కోడం స్వామి

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 29(అక్షరం న్యూస్)**




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ బ్యాంకర్లు కొత్త మెలకలు పెట్టడం ఇది ఎక్కడ విడ్డూరమని రేషన్ కార్డు ఉంటేనే బ్యాంకు రుణమాఫీ వర్తిస్తది అనడం విడ్డూరమని సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ కోడెం స్వామి మండిపడ్డారు ఈ సందర్భంగా బుధవారం పొత్కపల్లి ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు ఇప్పుడు ఎలా ఇస్తారు అవి ఎక్కడ నుండి వస్తాయి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించి రుణమాఫీ రేషన్ కార్డు లింక్ పెట్టడం సరి అయిన పద్ధతి కాదని ఇది కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేయడమే తప్ప దీని ఉద్దేశం ఇంకేమీ లేదని మండిపడ్డారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మహిళలకు 2500 ఇందిరమ్మ ఇండ్లు వెంటనే పేద ప్రజలకు అందించాలని అన్నారు కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల వెంట ఉండి ఎంతటి పోరాటమైన చేస్తారని అన్నారు అదేవిధంగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బడుగు బలహీన పేద ప్రజల లను అనేక ఇబ్బందులు పెడుతున్నారని అదేవిధంగా రైతులపై నల్ల చట్టాలు తెచ్చే యోచన చేస్తున్నారని దీనికి దానికి వ్యతిరేకంగా మొన్న జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సభలో తీసుకున్న నిర్ణయం సెప్టెంబర్ రెండో తారీకు జిల్లా సమీకృత కార్యాలయాలు ముందు భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని అదేవిధంగా రుణమాఫీ సందర్భంలో బ్యాంకార్లు పెట్టిన మెలకువలను ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు రైతు రుణమాఫీ కేవలం 60% మాత్రమే జరిగిందని ఇంకా 40% జరగాల్సి ఉందని వారికి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతుల పక్షాన సిపిఐ పార్టీ ముందుండి కొట్లాడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి రంగు శంకర్ గౌడ్ మాజీ మండల కార్యదర్శి సమ్మెట నాగేందర్ పొత్కపల్లి గ్రామ శాఖ కార్యదర్శి బొంకూరి మల్లయ్య మరియు ఏఐటియుసి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి పొన్నంకు.. వేములవాడలోని కోర్టు సమస్యలపై వినతి పత్రం అందజేత...!



## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 28 (అక్షరం న్యూస్):**

బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా వారిని వేములవాడ కోర్టు యొక్క వివిధ సమస్యల పై బార్ అసోసియేషన్ సభ్యులు గూర్చి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బార్ అస్సోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, కార్యదర్శి ఆవుదూత రజినీకాంత్, కే, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, బోడ్డు ప్రశాంత్ కుమార్, నాగుల సంపత్ కుమార్, పంపరి శంకర్ తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ కానీ కుటుంబ సభ్యుల వివరాలు సేకరణ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో రుణమాఫీ 2024 సంవత్సరానికి సంబంధించిన నిర్ధారణ ప్రక్రియలో భాగంగా బుధవారం కలవచర్ల గ్రామంలో రుణమాఫీ ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా రామగిరి మండలం లో ఉన్న బ్యాంకులలో రుణం తీసుకున్న కల్వచర్ల గ్రామానికి చెందిన రైతులు రేషన్ కార్డు లేని వారు కుటుంబ నిర్ధారణ లో భాగంగా కుటుంబంలో అందరి సభ్యుల ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ కి అందించడం జరిగింది. రుణమాఫీ కి సంబంధించిన ఆప్( ఏ పి పి ) లో సంబంధిత పత్రాలు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అరవింద్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన మండల నాయకులు...



**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్ట్, 28( అక్షరం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఢిల్లీ నుండి వస్తున్న ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు జాగృతి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ రావు నాయకులు శంకర్ అర్జున్ సురేందర్ గౌడ్ అజ్జు కృష్ణ గౌడ్ జనార్ధన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి....!








## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,
## డయల్ 100 కాల్ పట్ల తక్షణమే స్పందించాలి.

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 28 (అక్షరం న్యూస్):**
వార్షిక తనిఖీల్లో భాగంగా బుదవారం వేములవాడ రూరల్ సర్కిల్ కార్యక్రమం,రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ ,వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి సర్కిల్ పరిధిలోస్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు సి.ఐ ,ఎస్.ఐ లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ మారుతి , సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో అల్లోపతి నకిలీ వైద్యుల ఆస్పత్రులపై ఆకస్మిక తనిఖీలు



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 28 అక్షరం న్యూస్‌బీ**
తెలంగాణ వైద్య మండలి చైర్మన్ డా. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డా. రాజకుమార్ ఆధ్వర్యంలో టిజీఎంసి తనిఖీ బృందం పెద్దపల్లి, సుల్తానాబాద్ లలో నకిలీ అల్లోపతి వైద్యుల సెంటర్స్ పై బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పెద్దపల్లిలోని లోటస్ హాస్పిటల్, పురుషోత్తం, ఇమ్రాన్ బోన్ సెట్టింగ్స్ సెంటర్, వైఎస్అజీజ్ క్లినిక్, సుల్తానాబాద్ లోని నీలకంటేశ్వర్ మెడికల్ షాప్ మల్లేశం, మణికంత క్లినిక్ చిన్న రమేష్ పేరుతో అర్హత లేకుండా పలు సెంటర్స్ ఓపెన్ చేసి వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చిందని తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. ఈ తనిఖీల గురించి సమాచారం తెలుసుకుని నకిలీ వైద్యులు వారి క్లినిక్ లు, ల్యాబ్స్, పర్మిషన్ లేని మెడికల్ షాపులు మూసి వేశారని పేర్కొన్నారు. అర్హతలేనివారు వైద్యులుగా చెలామణి అవుతూ ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ ఇస్తునట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించామని తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఈ తనిఖీలలో కరీంనగర్ ఆంటీ క్వాకరీ బృందం సభ్యులు హెచ్ ఆర్ డి ఏ సెక్రటరీలు డా. శరణ్ సాయి, సందీప్, భరత్, ఇతర బృందం పాల్గొన్నారు. టీజీఎంసి మెంబర్ డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రమంతటా 30 బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయాలి...




## కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 28/అక్షరం న్యూస్...**
గార్ల మండల వ్యాప్తంగా అర్హులైన బుడగ జంగాల ప్రజలకు తెల్ల రేషన్ కార్డు మంజూరు చేసి, నిరుపేదలైన పిల్లలకు వసతి గృహం ఏర్పాటు చేయాలనీ సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని ముల్కనూరు గ్రామ పంచాయితీలోని బుడగ జంగాల కాలనీ లో నెలకొన్న స్దానిక సమస్యలు పరిష్కరించాలని సిపియం అధ్వర్యంలో స్దానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా బుడగ జంగాల కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. బుడగ జంగాల ప్రజలకు ఇల్లు నిర్మించాలని, అర్హులైన వారికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేసి, నిరుపేదలయినా పిల్లలకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.

# షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య




**జఫర్ గడ్,ఆగష్టు28, అక్షరంన్యూస్ :**
రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలులో అనేక నిబంధనలను విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందజేశారు. అనంతరం గుండెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకో ప్రకటన చేయడంతో రైతుల్లో గందర్లగోళం నెలకొందని. తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలను 17 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు నాడు ఏకకాలంలో రెండు లక్షలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక గొర్రెలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో లక్షల రైతులు అనరులుగా ఉంటే కేవలం కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. ఇప్పటికీ అప్పుల పాలైన రైతులు బోవులను అమ్ముకున్నారని అటువంటి వారికి కూడా రుణమాఫీ చేయాలన్న. ఇప్పటికే రైతు వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని. యూత్ రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో రైతులందరూ ఏకం చేసి ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండె బోయిన రాజు,కాట సుధాకర్, నక్క యాకయ్య,వడ్లకొండ సుధాకర్,నల్లతీగల శీను, గంగరాజు,వేల్పుల రవి, రామన్న, అజయ్, ఎండి శివసోద్దిన్,వడ్లకొండ రాజు, నీరెడ్డి,కొమరన్న,దుద్దుల రాజు,వేల్పుల సంపతి, వేల్పుల చిన్న రాములు,పులి గిల్ల నాగరాజు సిపిఎం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 28/అక్షరం న్యూస్...**
అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన గార్ల జీవంజిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది జంజాల యాదగిరి కుటుంబానికి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం చేశారు. న్యాయవాది వృత్తిలో ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురై రెండు రోజుల పాటు ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందరని,యాదగిరి కుటుంబానికి అండగా నిలవాలనే సదుద్దేశంతో మృతులు యాదగిరి తో విద్యాభ్యాసం చేసిన బాల్య మిత్రులు తమ వంతు సహాయం ముప్పై ఐదు వేల రూపాయలను కుటుంబానికి అందించారు. మిత్రుడి కోసం సాయం చేయడం ఆనందాన్నిస్తుందని బాల్య మిత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, షేక్ బుడాన్, మాచర్ల సుందర్ కుమార్, సూత్రం శ్రీనివాస్, మల్లోజు శ్రీనివాస్, చింతల శ్రీనివాస్,గుడెపు రాము, గుగులోతు భద్రు నాయక్, లక్ష్మారెడ్డి, అక్కి ఉప్పలయ్య, అలవాల వీరన్న, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన యాదగిరి బాల్య మిత్ర బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# గణేష్ ఉత్సవాలుశాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**
జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఆగస్టు 28: వినాయక చవితి సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి అన్నారు. సర్కిల్ కార్యాలయంలో బుధవారం గణేష్ మండలి నిర్వాహకులు, వివిధ కులాలు, మత పెద్దలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరు పుకోవాలని కోరుతూ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎదుటి వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండ వ్యవహరిస్తు మత సామరస్యన్ని పాటించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేర్క రమేష్ కి ఏఓ అలివేణి నివాళులు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 28 అక్షరం న్యూస్**
సీనియర్ జర్నలిస్టు (సిటి కేబుల్) పెర్క రమేష్ మంగళవారం రోజున రాత్రి గుండె పోటుతో మరణించారు. వారి మరణ వార్త తెలుసుకొని బుధవారం రోజున ఉదయం వారి నివాసానికి చేరుకొని స్వర్గీయ పెర్క రమేష్ భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయులు రమేష్ కు మాజీ ఎమ్మెల్యే దాసరి నివాళులు

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 28 అక్షరం న్యూస్‌బీ**
సీనియర్ పాత్రికేయులు, సిటీ కేబుల్ విలేఖరి, పెర్క రమేష్ మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ప్రగాడ సానుభూతి తెలిపారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, కౌన్సిలర్లు బెక్కం ప్రశాంత్, పూదరి చంద్రశేఖర్ లు ఉన్నారు.



## శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్:** అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 10 మంది డిపెండెంట్లకు బుధవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జి ఎం బి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగి దేవాలయం కు ఐరన్ డోర్ బహుకరణ




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 28 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ హనుమాన్ దేవాలయం కు రిటైర్డ్ శ్రీరాంసాగర్ ఉద్యోగి కొప్పుల శేషగిరిరావు-వినోద తమవంతుగా ఐరన్ డోర్ ను బహుకరించారు. కరీంనగర్ లో నివాసం ఉండే శేషగిరిరావు సుమారు రూ.14 వేల పైబడి ఖర్చుతో దీనిని తయారు చేయించారు.దీనిని దేవాలయం ముందు భాగంలో బిగించడం జరిగింది.

## రామగుండం నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలి...

### మేయర్ అనిల్ కుమార్



**జ్యోతి నగర్ ఆగస్టు 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని మేయర్ బంగి అనిల్ కుమార్ పారిశుద్ధ్య పర్యవేక్షకులకు సూచించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పని తీరుపై బుధవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. సుమారు నాలుగు వందలకు పైగా సిబ్బంది , 50 ఆటో ట్రాలీ లు , ట్రాక్టర్ లతో క్షేత్ర స్థాయిలో నిత్యం శుద్ధి చేస్తున్నప్పటికీ చెత్త పేరుకుపోయిందని తరచుగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణలో లోపాలు ఉంటే సిబ్బంది సరిదిద్దుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించేవారిని ఇక నుండి ఉపేక్షించేది లేదని అన్నారు. ఆరు బయట , రోడ్లు , కాలువల్లో చెత్త పడ వేసే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , సెక్రెటరీ రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్ లు , సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## ప్రయివేటికరణ,కార్పొరేటికరణకు వ్యతిరేకంగా పోరాడుదాం...

### గౌని ఐలయ్య సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి...



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 28/అక్షరం న్యూస్...**
విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం సుద్దరేవులో విద్యుత్ అమరులకు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు ప్రైవేటీకరించి వినియోగదారులపై విపరీతమైన చార్జీలభారం మోపిన నాటి చంద్రబాబు ప్రభుత్వం పై వామపక్ష పార్టీలు నిర్వహించిన దశల వారి ఉద్యమం నిర్వహిస్తే ఆ వుద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. బయ్యారం మండలం సుద్దరేవులో సిపిఐ( ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విద్యు త్ అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఆయన ప్రసంగించారు. 2000 సంవత్సరం ఆగస్టు 28న వామపక్షాలు ఇచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రక్తపుటేరులో ముంచి ముగ్గురిని బలి తీసుకొని అనేక మందిని క్షతగాత్రులను చేశారని అన్నారు. నేడు విద్యుత్ రంగం ఎంతో కొంత ప్రభుత్వ ఆధీనంలో ఉండి ప్రజలకు కొంతమేరకైనా ఉపయోగపడుతుందంటే అది నాటి వీరోచిత పోరాటం యొక్క ఫలితమేనని ఆయన అన్నారు. విద్యుత్ అమరవీరులు ప్రపంచ బ్యాంకు, ప్రైవేటీకరణ, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అమరులయ్యారని, వారి అమరత్వం స్ఫూర్తితో ప్రైవేటీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బషీర్బాగ్ విద్యుత్ పోరాట అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వాములకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, పార్టీ నాయకులు బాణోత్ నరసింహ, సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న, తొగరు కొమరయ్య, మేకపోతుల నాగేశ్వరరావు, భూక్య రాము, చింత కృష్ణ, జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సిబ్బంది మొత్తానికి ఉద్యోగ భద్రత కల్పించాలి...

### కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ సమస్యల సాధనకై చలో ఎస్ పి డి ఆఫీస్ జయప్రదం చేయండి...

### బిల్లా కంటి సూర్యం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి...

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 28/అక్షరం న్యూస్...**



కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 30న చలో హైదరాబాద్ ఎస్పిడి ఆఫీస్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకులంలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కార్మికుల తో పోస్టర్స్,కరపత్రాలను ఆవిష్కరించిన, అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకే కేజీబీవీ సిబ్బంది మొత్తానికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి జీతాలను పెంచాలని రిటైర్మెంట్ ప్రకటించిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ గ్రాడివిటీ చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలానే కేజీబీవీ స్కూల్ అండ్ కాలేజీలలో విద్యార్థుల పెరుగుదలకు అనుగుణంగా వర్కర్స్ ను సిబ్బందిని పెంచాలని వీక్లీ ఆఫ్ అమలు చేయాలని సెకండ్ ఏఎన్ఎం పోస్టు భర్తీ చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నాన్ టీచింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 30న చలో హైదరాబాద్ ఎస్పిడి ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయాలని నాన్ టీచింగ్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్వరూప సుశీల, ప్రవళిక, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుంది

**హైదరాబాద్ - అక్షరం న్యూస్... ప్రతినిధి**



హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. " ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు" అని హెచ్చరించారు."హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచి. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు.

కవిత బెయిల్‌పై స్పందన.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ - బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు.

సుప్రీంకోర్ట్, ఎన్జీటీ మార్గదర్శకాలు పాటిస్తున్నాం: రేవంత్ రెడ్డి.. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. "నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలరగ సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తా...మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. " కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందే" అని సీఎం అన్నారు.కేసీఆర్‌కు, నాకూ పోలిక ఏంటి?.. నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. " నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?" అని సీఎం పేర్కొన్నారు.రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. "హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోండి. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.హరీష్ రావు దొంగ అని నాకు తెలుసు: సీఎం రేవంత్ రెడ్డి..హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేడు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి. " నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?" అని సీఎం పేర్కొన్నారు.రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. "హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోండి. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.హరీష్ రావు దొంగ అని నాకు తెలుసు: సీఎం రేవంత్ రెడ్డిహరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేదు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.

## 16 రోజులైనా సీబీఐ ఏం చేస్తోంది?

## వైద్యురాలి హత్యాచార ఘటనపై దీదీ ఫైర్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బెంగాల్ రాజకీయాల్లోనూ ప్రకంపనలకు దారి తీసింది.ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (%మీుఎఘు దీుఅవతీయవవ%) రాజీనామా చేయాలని నబన్నా అభియాన్ ర్యాలీ జరిగింది. విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం పట్ల భాజపా మండిపడుతూ బుధవారం బంద్ చేపట్టింది. మరోపక్క తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషద్ (విద్యార్థి విభాగం) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బహిరంగ కార్యక్రమంలో మమత ప్రసంగించారు.

"విచారణ కోసం నేను ఐదు రోజుల సమయం అడిగాను. కానీ కేసును సీబీఐకి అప్పగించారు. వారు న్యాయం తొందరగా అందించాలని కోరుకోవడం లేదు. సీబీఐకి కేసు అప్పగించి 16 రోజులవుతోంది. మరి న్యాయం ఎక్కడ..?" అని ప్రశ్నించారు. తాము త్వరలో అసెంబ్లీ సమావేశానికి పిలుపునిచ్చి, రేపిస్టులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బిల్లును ప్రవేశపెడతామన్నారు.'అత్యాచార వ్యతిరేక చట్టాలకు సంబంధించి బిల్లుల్ని ఆమోదిస్తాం. వాటి ద్వారా నేరం జరిగిన వారం రోజుల్లోనే రేపిస్టుకు మరణశిక్ష పడేలా చూస్తాం. ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపుతాం. దానికి ఆమోదం లభించకపోతే.. రాజ్‌భవన్ బయట నిరసన తెలుపుతాం. ఆ బిల్లుకు తప్పక ఆమోదం లభించాలి" అని మమత వ్యాఖ్యానించారు. హత్యాచార ఘటనపై భాజపా కుట్రపూరిత రాజకీయాలు చేస్తోందని, రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలుచేయాలని చూస్తోందని ఆరోపించారు.ఇదిలా ఉంటే.. బంద్ కారణంగా పలుచోట్ల దుకాణాలను మూసివేస్తూ భాజపా శ్రేణులు ఆందోళన చేపట్టాయి. బెంగాల్ (%ఔవర్ దీవఅస్త్రుఖ్రీ%)లో పలు చోట్ల రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది. పట్టాలపై ఆందోళనకారులు నిరసనకు దిగడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. అటు బంద్ దృష్ట్యా విమానయాన సంస్థలు కూడా ప్రయాణికులకు అలర్ట్‌లు జారీ చేశాయి. ఆందోళనల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి వాహనాలు నడుపుతున్నారు.కేంద్రానికి అభిషేక్ డెడ్‌లైన్.. "రానున్న మూడునాలుగు నెలల్లో మహిళలపై నేరాలకు సంబంధించి కాలపరిమితితో కూడిన చట్టాలు తీసుకురావాలి. లేకపోతే తృణమూల్ కాంగ్రెస్ దిల్లీ వీధుల్లో నిరసనకు దిగుతుంది. మణిపుర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారు. బెంగాల్ భాజపా నేతలకు దమ్ముంటే..మణిపుర్ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేయాలి. మహిళల భద్రతపై భాజపా నీతులు మాకు అవసరం లేదు" అని అభిషేక్ బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# రెడ్‌మీ కొత్త వైఫై ట్యాబ్.. రూ.20 వేలకే రోబో వాక్యూమ్ క్లీనర్



'స్మార్టర్ లివింగ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో షావోమి పలు కొత్త ప్రొడక్ట్‌లను విడుదల చేసింది. వీటిలో రెడ్‌మీ ప్యాడ్ ఎస్‌ఈ, బడ్స్ 5ఏ, రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10, గార్మెంట్ స్టీమర్ ఉన్నాయి.ప్యాడ్ ప్రారంభ ధర రూ.12,999 కాగా.. స్టీమర్ రూ.2,299 నుంచి లభిస్తోంది. ఆయా డివైజ్‌ల ఫీచర్లు, ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..!ఈ ప్యాడ్‌ను 11 అంగుళాల ఎల్‌సీడీ డిప్‌స్లేతో తీసుకొచ్చారు. 6ఎన్ఎం ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 680 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 13 ఆధారిత ఎంఐయూఐ ప్యాడ్ 14 సిస్టమ్‌తో పని చేస్తుంది. వెనక 8ఎంపీ, ముందు 5ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 10వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 8,000 ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. దీంట్లో మూడు వేరియంట్లు ఉన్నాయి. 4జీబీం128జీబీ ధర రూ.12,999, 6జీబీం128జీబీ ధర రూ.13,999, 8జీబీం128జీబీ ధర రూ.14,999. లాంచింగ్ సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులతో కొనుగోలు చేసేవారికి రూ.1,000 తక్షణ రాయితీ ఇస్తున్నారు. గ్రాఫైట్ గ్రే, లావెండర్ పర్పుల్, మింట్ గ్రీన్ రంగుల్లో ఇది అందుబాటులో ఉంది. ఏప్రిల్ 24 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10..శుభ్రం చేయాలనుకున్న ఏరియాను అత్యంత కచ్చితత్వంతో మ్యాప్ చేసేలా రోబో వాక్యూమ్ క్లీనర్ ఎస్10లో అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను పొందుపర్చారు. జిగ్‌జాగ్, వై ఆకారపు రూట్లలోనూ క్లీన్ చేసేలా దీన్ని రూపొందించారు. మొండి మరకలు, చెత్తను సైతం శుభ్రం చేసేలా 4000%ఖు% టర్బో సక్షన్ పవర్‌తో ఇది పని చేస్తుంది. లాంచ్ సందర్భంగా రూ.1,000 రాయితీతో కలిపి దీన్ని రూ.19,999 ప్రత్యేక ధర వద్ద కొనుగోలు చేయొచ్చు. మే 6 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.రెడ్‌మీ బడ్స్ 5ఏ ధర, ఫీచర్లు..రెడ్‌మీ బడ్స్ 5ఏ 25 డెసిబుల్స్ వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో వస్తోంది. 12 ఎంఎం డ్రైవర్స్‌తో వస్తోన్న ఈ బడ్స్ బ్లూటూత్ 5.4 కనెక్టివిటీతో పనిచేస్తుంది. గూగుల్ ఫాస్ట్ పెయిర్ ఫీచర్ ఉంది. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే కేస్‌తో కలిపి 30 గంటల వరకు పని చేస్తుంది. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 90 నిమిషాల ప్లేటైమ్ ఉంటుందని కంపెనీ తెలిపింది. వీటి ధర రూ.1,499. ఏప్రిల్ 29 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ షావోమి రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.గార్మెంట్ స్టీమర్.. 1,300 వాట్ పవర్‌తో షావోమి కొత్త గార్మెంట్ స్టీమర్‌ను తీసుకొచ్చింది. నిమిషానికి 24 గ్రాముల స్టీమ్‌ను స్థిరంగా విడుదల చేస్తుందని కంపెనీ తెలిపింది. అన్ని రకాల దుస్తుల ముడతలను తొలగించగలదని పేర్కొంది. 26 సెకన్లలోనే వేడెక్కుతుందని తెలిపింది. రూ.2,299 ధర వద్ద ఇది లభిస్తోంది. మే 6 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షావోమి రిటైల్ స్టోర్లలో దొరుకుతాయి.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు పంపించొచ్చు!



ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ తన ప్లాట్‌ఫామ్‌ను ఆల్-ఇన్-వన్‌గా రూపుదిద్దేందుకు ప్రయత్నిస్తోంది. ఆ దిశగా కొత్త కొత్త ఫీచర్లు జోడిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదుపాయాన్ని తీసుకొచ్చిన ఈ యాప్.. మరో కొత్త ఫీచర్‌కు సిద్ధమవుతోంది. ఇంటర్నెట్ లేకున్నా ఫొటోలు, వీడియోలు, ఫైల్స్‌ను షేర్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. అంటే ఇకపై నెట్‌వర్క్‌తో సంబంధం లేకున్నా మీ డాక్యుమెంట్లను పంపించొచ్చన్నమాట.సాధారణంగా నెట్‌వర్క్ సదుపాయం లేకున్నా బ్లూటూత్ సాయంతో షేర్‌ఇట్, నియర్ బై షేర్ వంటి అప్లికేషన్ల ద్వారా ఫొటోలు, సినిమాలు పంపిస్తుంటారు. అచ్చం ఆ తరహా సేవల్నే వాట్సప్ అందుబాటులోకి తేనుంది. దీనివల్ల ఎటువంటి ప్రత్యేక యాప్ వినియోగించాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లను మరింత వేగంగా సురక్షితంగా పంపేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడనుంది. ఈ ఫీచర్ ఎనేబల్ చేసుకోవాలంటే వాట్సప్ సిస్టమ్ ఫైల్, ఫొటోల గ్యాలరీ యాక్సెస్ లాంటి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.మీరు పంపించాలనుకుంటున్న వ్యక్తి మొబైల్ బ్లూటూత్ కనెక్ట్ అయ్యేంత దగ్గర్లో ఉంటేనే ఆఫ్‌లైన్ షేరింగ్‌కు వీలవుతుంది. బ్లూటూత్ ఆన్ చేసి దగ్గర్లోని వాట్సప్ యూజర్ పరికరాన్ని గుర్తించి ఫైల్ సెండ్ చేయాలి. అవతలి వ్యక్తి అనుమతి ఇస్తేనే ఈతరహా షేరింగ్ సాధ్యమవుతుంది. వద్దనుకుంటే ఆఫ్ చేసే సదుపాయం కూడా ఉంది. వాట్సప్ ద్వారా వివిధ రకాల ఫైల్స్‌ను పంపడాన్ని సులభతరం చేయడం కోసం ఈ ఫీచర్‌ని తీసుకొచ్చేందుకు సన్నద్ధమవుతున్నట్లు వాట్సప్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ అందించే 'వాబీటా ఇన్ఫో' తన బ్లాగ్‌లో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా యూజర్లకు టెస్టింగ్ దశలోనే ఉంది. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులోకి రానుంది.మరో కొత్త ఆప్షన్..వాట్సప్ మరో కొత్త ఫీచర్‌పై పని చేస్తోంది. చాట్ లిస్ట్‌లో ఫేవరెట్స్ అనే ఆప్షన్‌ను జోడించనుంది. మీకు ఇష్టమైన వ్యక్తుల్ని ఇందులో యాడ్ చేసుకోవచ్చు. ఇకపై మీరు తరచూ చాట్ చేసేవారు, నచ్చిన వాళ్ల కోసం కాంటాక్ట్స్ మొత్తం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం ఈ ఫీచర్ కూడా టెస్టింగ్ దశలోనే ఉందని, త్వరలోనే బీటా యూజర్లకు అందుబాటులోకి రానుందని వాబీటా పేర్కొంది.

# వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు





దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన మార్కెట్లు రాణించాయి.ఉదయం ఓ మోస్తరు లాభాలు నమోదు చేసిన సూచీలు.. అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఉదయం 74,048 పాయింట్ల వద్ద లాభాలలో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 73,688.31 - 74,059.89 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 89.83 పాయింట్ల లాభంతో 73,738.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.60 పాయింట్ల లాభంతో 22,368 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.33గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా రాణించాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్లలో చాలావరకు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ 87.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.బజాజ్ ఆటో లిమిటెడ్ తన ఎలక్ట్రిక్ వాహన విభాగమైన చేతక్ టెక్నాలజీ లిమిటెడ్‌కు అబ్రహం జోసెఫ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జోసెఫ్ ప్రస్తుతం చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు. పల్సర్, ప్లాటినా, సీటీ, బాక్సర్, డిస్కవర్, వి.అవెంజర్, డామినర్ వంటి పాపులర్ బ్రాండ్లు ఆయన నేతృత్వంలోనే రూపుదిద్దుకున్నాయి. ఇకపై చేతక్ ఈవీ బాధ్యతలను చూడనున్నారు. రామ్‌తిలక్ అనంతన్ బజాజ్ ఆటో లిమిటెడ్ సీటీఓగా వ్యవహరిస్తారు.

# ఈ ఊరి ఆదాయం ఏడాదికి రూ.50 కోట్లు



కాయకష్టం చేసే రైతులకు పిల్లనివ్వడానికి ఇప్పుడెవరూ అంత తొందరగా ముందుకు రావట్లేదు. మహారాష్ట్రలోని ధుమల్‌వాడీ వాసులకు ఆ సమస్య లేదు. ఊళ్లోనే ఉంటూ వ్యవసాయ పనులు చూసుకునే అక్కడి అబ్బాయిలను అల్లుళ్లుగా చేసుకోవడానికి పోటీ పడుతుంటారు ఆడపిల్లల తల్లిదండ్రులు.ఒకప్పుడు దుర్భిక్షం రాజ్యమేలిన ఆ గ్రామంలో పండ్ల తోటలు కోట్లు కురిపిస్తుండటమే అందుకు కారణం. 'పండ్ల గ్రామం'గా ప్రభుత్వ గుర్తింపు పొందిన ధుమల్‌వాడీని లక్షాధికారుల పల్లె అని కూడా పిలుస్తారు. కూలీనాలీ చేసుకుని బతికే పరిస్థితి నుంచి ఎంతోమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగిన ఆ గ్రామస్థుల కథ- మట్టి మనుషుల పట్టుదలకు ప్రత్యక్ష నిదర్శనం.పచ్చలహారాన్ని మెడకు అలంకరించినంత అందంగా ఉంటుంది మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న ధుమల్‌వాడీ. జాలువారే జలపాతాలూ, పచ్చని కొండకోనలూ చుట్టూ పరచుకుని ఉండటమే అందుకు కారణం. గ్రామంలోని ఇళ్లకీ, కొండ అంచులకీ నడుమన ఉన్న పొలాల్లో సీజన్‌కో రకం పండ్లు సాగవుతూ... ప్రతి రైతు ఇంటిముందరా రాశులు పోసి ఉంటాయి. భౌగోళిక పరిస్థితులూ, పచ్చదనం వల్ల ఆ ప్రాంతమే ఓ పర్యటక ప్రదేశం. దానికితోడు రైతులు తెచ్చిన పండ్ల విప్లవంతో మరికాస్త ప్రత్యేకతను సంతరించుకుంది ధుమల్‌వాడీ. ఒకప్పుడు పంటలు పండక రైతులే కూలీలుగా మారిపోయిన ఆ గ్రామానికి ఇప్పుడు చుట్టుపక్కల ఇరవై గ్రామాల నుంచి కూలీలు పనులు చేయ[డానికి] వస్తున్నారంటే ఆశ్చర్యమేస్తుంది కదా.సుమారు 250 కుటుంబాలున్న ధుమల్‌వాడీలో కొన్నేళ్ల క్రితం మినుములూ, గోధుమలూ, జొన్నలూ సాగు చేసేవారు. నీటివనరులు పుష్కలంగా ఉన్నా భూసారం లేకపోవడం, చీడపీడల కారణంగా పంటలు సరిగా పండేవికావు. మరోవైపు పంటలకు సరైన ధర లేక రైతులు నష్టపోయేవారు. దాంతో కొంతకాలానికి కొందరు అన్నదాతలు వలసబాట పడితే, మరికొందరు సొంతూళ్లోనే కూలీలుగా మారారు. క్రమంగా ఊరంతా ఖాళీ అవుతుందేమోనని భయపడిన గ్రామపెద్దలు ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలని వ్యవసాయ శాస్త్రవేత్తల్ని సంప్రదించారు. భూసారాన్ని పెంచుకునే మార్గాలతోపాటు పండ్లతోటలకి తమ వాతావరణం అనుకూలమైందని తెలుసుకున్నారు. కానీ గ్రామంలోని వారందర్నీ ఒక్కతాటి మీదకు తీసుకురావడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఎందుకంటే పండ్లతోటలు వేస్తే పెట్టుబడి భారీగా పెట్టాల్సి రావడంతోపాటు ఆదాయం అందుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని చాలామంది వెనకడుగు వేశారు. కొందరే పండ్ల తోటలు వేయడానికి ముందుకొచ్చారు. క్రమంగా పండ్ల సాగు చేసే వారు లాభాలు పొందడంతో ఇతర రైతులూ స్పందించారు. ఒక రకం పంట వేస్తే ఒక్కో సీజన్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. అలా కాకుండా గ్రామస్థులు తమకున్న వెయ్యి ఎకరాల్లో ఇరవై రకాల పండ్ల తోటల్ని సాగు చేస్తున్నారు. మామిడి, దానిమ్మ, సపోటా, సీతాఫలం, అరటి, డ్రాగన్‌ఫ్రూట్, అంజీర, నారింజ, కొబ్బరి, బొప్పాయి, నిమ్మ, జామ, ఉసిరి, ద్రాక్ష, పనస, కొబ్బరి తదితర తోటలను పెంచుకుంటూ ప్రతి సీజన్‌లోనూ ఆదాయం కళ్లజూస్తున్నారు. ఏడాది తిరిగే సరికి దాదాపు నలభై నుంచి యాభై కోట్ల రూపాయల ఆదాయం అందుతోంది ధుమల్‌వాడీ రైతులకు.

# ఏ యాత్రల్ని మెచ్చారంటే...



సెలవులు వస్తే ఎక్కడో అక్కడికి నాలుగైదు రోజులు వెళ్లొచ్చేద్దాం అని కాకుండా... ఈ సంవత్సరం తాము ఎంచుకునే ప్రయాణాలు వీలైనంత వైవిధ్యంగా, కొత్తగా ఉండాలని కోరుకున్నారు ట్రావెల్ లవర్స్.వాటిల్లో ఏమేం ఉన్నాయంటే...ప్రతి యాత్రకీ ఓ అర్థం ఉండాలనుకోవడం, ఓ మంచి జ్ఞాపకంగా మిగలాలనుకోవడం, ఒత్తిడి నుంచి బయటపడాలనుకోవడం... ఇలా రకరకాల అంశాలను పరిగణనలోకి తీసుకుని మరీ ప్రయాణాల్ని ఎంచుకున్నారీ సంవత్సరం. ఆ జాబితాలో మొదట చెప్పుకోవాల్సింది 'ఫ్యామిలీ లేదా గ్రూప్ ట్రిప్స్' గురించి. బంధువులు/స్నేహితులతో కలిసి సరదాగా నాలుగైదు రోజులు గడపడం వల్ల సత్సంబంధాలు పెరగడంతోపాటూ ఓ మంచి జ్ఞాపకం మిగులుతుందనే ఉద్దేశంతోనే చాలామంది ఈ తరహా ట్రిప్స్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. దీని తరువాత రోజువారీ పనుల ఒత్తిడి నుంచి కాస్త విరామం పొందేందుకూ, తమని తాము రీఛార్జి చేసుకునేందుకూ, ఆరోగ్యంగా ఉండేందుకూ 'వెల్‌నెస్ టూరిజం'కి ఓటేశారు. అంటే... ఓ వైపు ప్రయాణాలు చేస్తూనే మరోవైపు శారీరక-మానసిక ఆరోగ్యాన్ని పొందేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగా యోగా తరగతులు, సాత్విక ఆహారం, ప్రత్యేక ఆయుర్వేద చికిత్సలు, ధ్యానం, ఫిట్‌నెస్ వర్క్‌షాప్‌లు... వంటి అంశాలపైన దృష్టిపెట్టారు. దీంతోపాటూ 'స్లీప్ టూరిజం', 'వెల్‌నెస్ హాలిడే' పేర్లతో ఒకటిరెండు రోజులు నచ్చిన ప్రాంతానికి వెళ్లి హాయిగా విశ్రాంతి తీసుకున్నవారూ లేకపోలేదు.ప్రకృతితో గడిపారు!బిజీ జీవనవిధానం నుంచి కాస్త విరామం కోరుకున్నవారిలో ఎక్కువమంది ప్రకృతి మధ్య గడిపేందుకే ఇష్టపడ్డారు. అలా వెళ్లిన ట్రిప్పుల్లో 'సన్ టూరిజం' ఒకటి. సూర్యుడి ఎదురుగా వీలైనంత ఎక్కువ సేపు ఉండటం అన్నమాట. అలాంటివాళ్లకోసం రిషికేశ్, మనాలీ వంటి ప్రాంతాల్లోని కొన్ని హొటళ్లు తమ రూముల్లో నేరుగా సూర్యరశ్మి పడేలా ప్రత్యేక ఏర్పాటు కూడా చేశాయట. దీంతోపాటు మంచుకొండలమధ్యా, అడవుల్లోనూ విహారయాత్రలు చేసినవారూ ఉన్నారు. ఇక, ఉద్యోగస్తులూ, వ్యాపారరంగాల్లో ఉన్నవారు 'డిజిటల్ నొమాడిజం', 'బ్లీజర్ టూర్స్'పైనా దృష్టిపెట్టారు. ఓ వైపు వృత్తిగత పనుల్ని చూసుకుంటూనే.. మరోవైపు సరదాగా ఆనందించడం అన్నమాట. ఈ టూర్స్‌లో భాగంగా ఇంటర్నెట్ సదుపాయాలున్న ప్రాంతాలూ, వర్క్‌ఫ్లాన్లపైన ఆసక్తి చూపించారు. అలాగే ఒకేసారి నాలుగైదు ప్రదేశాలు చూడాలనుకోకుండా ఒకసారి ఒకే మజిలీ చేసేవిధంగా 'సింగిల్ డెస్టినేషన్ ట్రిప్స్', ఎక్కడికి వెళ్లినా ఓ ప్రయోజనం ఉండే 'పర్పస్ రిలేటెడ్ ట్రావెలింగ్'... అంటే స్కూబా డైవింగ్, కయాకింగ్, మౌంటెనీరింగ్, గోల్ఫ్... లాంటివీ ఎంచుకున్నారు.గ్లోబల్ ట్రావెల్ ట్రెండ్స్ ప్రకారం... 2022తో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువమంది భారతీయులు విదేశాలకూ పర్యటించాలనుకున్నారు.

# నోటికి తాళం వేద్దాం..

బరువు అదుపులో ఉంచుకోవడానికి కఠిన ఆహార నియమాలు పాటించాలి అనుకుంటాం. కొద్దిరోజులకే మనసు చిరుతిళ్లపైకి మళ్లుతుంటుంది.ఒకటి, అరా తీసుకుంటే సరే! పరిధి దాటుతుంటే ఇక డైట్ కొనసాగేదెలా? ఈ సమస్యకి చెక్ పెట్టాలా? శరీరానికి తగినంత నీరు అందకపోయినా ఉప్పు, తీపి పదార్థాలపైకి మనసు మళ్లుతుందట. కాబట్టి, నీళ్లు, పండ్లరసాలను ఎక్కువగా తీసుకోండి. వాటి గురించిన ఆలోచన రాదు. సోడా, కార్బోనేటెడ్ డ్రింకుల జోలికి వెళ్లకుండా ఉండటమూ తప్పనిసరే! సరదాకో.. ఒక్కసారికి ఏమవుతుందనో ప్యాకేజ్‌డ్ ఆహారం తీసుకుంటున్నారా? వీటిల్లో చక్కెరలు, ఉప్పు, కొవ్వు అధికంగా ఉంటాయి. నిల్వకారకాలనీ వాడతారు. ఇవీ అతిగా ఆహారాన్ని తీసుకునేలా ప్రేరేపిస్తాయి. ఖాళీగా ఉంటే పండ్లు, నట్స్, గింజలను తీసుకోండి. కావాల్సిన పోషకాలు అందుతాయి. త్వరగా ఆకలి వేయకుండానూ చూస్తాయి. గుడ్లు, మాంసం, చేప, పప్పుధాన్యాలు వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి. ఇవీ నోటిని కట్టేయగలవు. సరిగా నిద్ర పోతున్నారా? రోజుకి కనీసం 7-8 గం.ల నిద్ర తప్పనిసరి. అది ఏమాత్రం తగ్గినా ఆకలి పెరిగి, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్న కోరిక కలుగుతుంది. దీన్నీ చూసుకోవాల్సిందే. ఒత్తిడి కూడా జంక్‌ఫుడ్ తినడానికి ప్రోత్సహిస్తుంటుంది. మనసుకు అప్పుడప్పుడూ కాస్త విశ్రాంతిని ఇవ్వండి. టీవీ, ఫోన్ చూస్తూ తింటే ఎంత తిన్నామన్న దానిపై అవగాహనుండదు. ఆకలి వేసినప్పుడే తినడం అలవాటు చేసుకోండి. ఎక్కువ రకాలు ఉన్నాయని, ఆహారం వృథా అవుతుందని బలవంతంగా తినేయకండి. ఈ నియమాలు తినాలన్న కోరికను త్వరగా కలగనీయవు. నిర్ణీత వేళలను పెట్టుకోండి. ఆ సమయానికే తినడం అలవాటు చేసుకుంటే శరీరానికో నియమం ఏర్పడుతుంది.



# మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన





**- విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, భోజన నాణ్యతను తనిఖీ చేసి, నివేదికను సమర్పించాలి..**

**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** జిల్లాలో చేపడుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, భోజన నాణ్యతను తనిఖీ చేసి, నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులతో వసతులు, మెనూ ప్రకారం భోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు, ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# బిజెపి పార్టీ సంస్థాగత బలోపేతం కొరకే సభ్యత్వ నమోదు

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్రప్రసాద్**

**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 28 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం బిజెపి అధ్యక్షుడు కోలా అశోక్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కి ముఖ్య అతిధిగా బిజెపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాగత బలోపేతం కొరకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అని, బలమైన బిజెపి తోనే వికసిత్ భారత్ సాధ్యమైతదని తెలిపారు. ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీకి అత్యధిక సభ్యత్వం గల కార్యకర్తలు ఉన్నారని కొనియాడారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కొరకు ఎదురుచూస్తున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగల నిర్వహించాలని, కరీంనగర్ జిల్లాలోనే గంగాధర మండల బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలపడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఈ సభ్యత్వ నమోదు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా కోశాధికారి వైద రామానుజమ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ మండల ప్రధాన కార్యదర్శి పంజాల ప్రశాంత్,గుండెల్ని మల్లేశం, వొడ్నాల రాజు,సుద్దాల రవీందర్ రెడ్డి, మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, మోతే నరసింహారెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, దాసరి ఆంజనేయులు,కోల శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు అనిల్,అర్ష రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# స్వంత జిల్లా మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్‌లు కల్పించలేని రవాణా మంత్రి

**- పొన్నం తీరును అక్షేపించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 28 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లాలో మోడల్ స్కూల్ లకు ఆర్టీసీ అరకొర బస్ లు కేటాయించడం తో సరైన సమయానికి ఇంటికి చేరలేకపోతున్నారని, ఉదయం ఏడు గంటలకు ఇంటి నుంచి బయలుదేరిన విద్యార్థులు సాయంత్రం 7.30 కు గాని ఇంటికి చేరలేకపోతున్నారని, చిన్నారులు అలసిపోయి రావడంతో చదువుకోవడానికి ఆడుకోవడానికి సమయం లేక విద్యాభివృద్ధి కుంటూ పడుతుంటే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి కి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఫంక్షన్ హాల్ లో వేములవాడ రూరల్ మండలం బిజెపి శాఖ అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం కి హాజరు అయి మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ లకు సరిపడ బస్సులు కేటాయించక పోవడం తో బస్ లు రెండు,మూడు ట్రిప్పులు వేస్తూ విద్యార్థినీ విద్యార్థులు ఆలస్యంగా ఇంటికి వస్తున్నాడంతో విద్యార్థుల చదువు, భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఫలితంగా మోడల్ స్కూల్ కి వెళ్లవలసిన బడుగు బలహీన వర్గాల పిల్లలు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ స్కూళ్లలో చేరవలసిన ఆగత్యం ఏర్పడిందని రవాణా శాఖ మంత్రి సొంత జిల్లాలోనే ఈ విధంగా ఉందంటే రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ విద్యార్థుల పరిస్థితి ఊహించుకోవచ్చని సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. తమ తమ నియోజకవర్గాల్లోని మోడల్ పాఠశాలలకు బస్సులు కేటాయించవలసిందిగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా ఉత్తరాలు రాసినప్పటికీ పొన్నం ప్రభాకర్ చోద్యం చూస్తున్నారు అని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం పేద విద్యార్థులకు చక్కటి విద్యను అందించే ఆదర్శ పాఠశాలలను దెబ్బతీసేదిగా ఉందని తనకు తాను విద్యార్థి నాయకుడిగా చెప్పుకునే పొన్నం ప్రభాకర్ ఆదర్శ పాఠశాలల విద్యార్థుల పట్ల వ్యవహరించే తీరు బాధాకరమని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిత్తశుద్ధి ఉంటే ఆదర్శ పాఠశాలలకు బస్సుల సంఖ్య పెంచి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి పరమేష్, బూత్ కమిటీ కోకన్వీనర్స్ మంద రాజేందర్ తోట రాజశేఖర్ ఉపాధ్యక్షులు రేండ్ల మహేష్ ,ఉప సర్పంచ్ తిరుపతి, మండల కార్యదర్శి గోపు ప్రవీణ్, లింగంపల్లి కుంటయ్య, ముస్కం సంజీవ్, గుండె వెంకటేష్,శక్తి కేంద్ర ఇన్చార్జ్ సామాజిక గౌతమ్, బీజేవైఎం అధ్యక్షులు జంగం వంశీ, ఎస్సి మోర్చ అధ్యక్షులు గుడిసె రమేష్, బూత్ అధ్యక్షులు నరేష్, రాజు, శీను, తిరుపతి, కిషోర్, కరుణాకర్, వంశీకృష్ణ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణములు,పంట పొలాల పరిశీలన

**-పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి**



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 28( అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లో జిల్లా పరిశీలన వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మీ ఎరువుల దుకాణాలు గుమ్లాపూర్ గ్రామంలో పంటలు పరిశీలించినారు. ఈ పరిశీలన లో మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం,

**- కూరగాయలు వ్యాపారి మృతి..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / ఆగస్టు 28 / అక్షర0 న్యూస్ :** దమ్మపేట మండల కేంద్రంలో జీడిగింజలు పోదాం సెంటర్లో బుధవారం ఉదయం దమ్మపేటకు చెందిన కూరగాయల వ్యాపారి రోడ్డు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే పాల్వంచ హైవే రోడ్డు జీడిగింజలు గోదాం సెంటర్లో ఉన్నటువంటి నాగేంద్ర స్వామి ఆలయమును దర్శించుకొని తన యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండి పై బయలుదేరిన క్షణాల వ్యాధిలోనే శేషగిరి నాగేశ్వరరావు(70) వేగంగా వస్తున్నటువంటి కూల్ డ్రింక్ వ్యాను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. మృతుడు నాగేశ్వరరావు దేవనోపాధి కోసం కూరగాయ లు అమ్ముతూ నిరుపేద జీవనం జీవిస్తున్నాడు. నాగేశ్వరావు మృతి పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సమాచారం తెలుసుకున్న ఎస్సై కిషోర్ కుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతుడను పోస్టుమార్టం నిమిత్తం అశ్వరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలి..

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన సిపిఐఎం బృందం**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 28/ అక్షరం న్యూస్ :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కోరారు. బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగు బండి నర్సిరెడ్డి సౌజన్యంతో పట్టణంలోని రాజుపేట కాలనీకి చెందిన అందూరి నిర్మల కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని సిపిఐఎం బృందం అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాలకు నిధులు పెంచాలని అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద రోగులకు వైద్య నిమిత్తమైన ఖర్చులలో కనీసం 90 శాతం రిలీఫ్ ఫండ్ గా అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలులో జాప్యం వీడి సత్వరమే బాధితులకు అందేలాగా అధికారులు కూడా కృషి చేయాలని కోరారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అందూరి నిర్మలాకి ఆపరేషన్ కి అయ్యే ఖర్చులకోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అయిన నర్సిరెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారని ఈ సందర్భంగా నర్సిరెడ్డికి సిపిఐఎం బృందం అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి సభ్యులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్‌లో బుధవారం నాడు జరిగిన పలు వివాహ శుభకార్యాలకు బి.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా, ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్‌కు చెందిన వేముల రవికుమార్ కుమారుడు వివాహ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా, మాజీ ఎంపీ నామ వారి స్వగృహంకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్వర్ణభారతి కళ్యాణ మండపంలో జరుగుతున్న ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడు నిర్మల వెంకట కోటయ్య కుమార్తె, బలపాల గ్రామ వాస్తవ్యులు హరినాథ్ బాబు కుమారుడి వివాహ వేడుకకు నామ నాగేశ్వరరావు వారి సతీమణి చిన్నమ్మ తో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలానే ఖమ్మం కార్పొరేషన్ బైపాస్ రోడ్‌లో వాసిరెడ్డి కళ్యాణ మండపంలో జరుగుతున్న పారా శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అలానే దొరేపల్లి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న బొల్లెపల్లి కృష్ణవేణి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గుడ్డూరి రామాజ్యోతి, రఘు కుమార్ కుమార్తె వివాహానికి , వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న పారా శ్రీనివాసరావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

**చిన్నారికి మాజీ ఎంపీ నామ దీవెనలు..**

ఖమ్మం నగరం లోని గొరిల్లా పార్క్ నందు జరుగుతున్న ప్రముఖ న్యాయవాది పొట్ల మాధవరావు మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు నామ నాగేశ్వరరావు వారి సతీమణి చిన్నమ్మ తో కలసి హాజరై చిన్నారిని దీవించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో పాటుగా ఆనందం, విజయాలతో కూడిన మంచి భవిష్యత్ ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమాల్లో నామ సోదరులు నామ రామారావు, కృష్ణకుమారి, నామ సీతయ్య, భువనేశ్వరి దంపతులతో పాటుగా పార్టీ నాయకులు కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, రాకేష్, రమణ , పూర్ణ , అంబటి మాధవ్, ఆరెంపుల వీరభద్రం, ముదిరాజ్ శ్రీనివాస్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.





## టికెట్ రాయితీ లేకుండా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలి

**- రవాణా శాఖ మంత్రికి వినతిపత్రం**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్టు - 28 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి టికెట్ రాయితీ లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సు సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియూడబ్ల్యూజే (ఐ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ పక్షాన జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి దేవేందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి సంపత్, కోశాధికారి నరేష్, సభ్యులు ఉల్లందులో మల్లేశం, గుడిసె కిషన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శి హరి లు వినతి పత్రం సమర్పించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను మంత్రి పొన్నం,విప్ ఆది శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారికి ఆత్మీయ సన్మానం చేసి సత్కరించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, కార్యదర్శి మహేష్ ఒక వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి...ఆ దిశగా చర్యలు హామీ ఇచ్చారు.

## మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**- ఏసిపి రెహమాన్, తహశీల్దార్ శ్రీనివాసరావులకు వినతి..**
**- పర్యావరణ పరిరక్షణ మనందరీ బాధ్యత..**
**- మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత...**



**ఖమ్మం/ వైరా ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** పర్యావరణ పరిరక్షణ మనందరీ బాధ్యతని, గణపతి నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతి విగ్రహాలను ఎర్పాటు చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు. బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీలు మట్టి గణపతి విగ్రహాలను ఎర్పాటు చేసేవిధంగా చూడాలని కోరుతూ మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా ఏసిపి రెహమాన్, తహసీల్దార్ శ్రీనివాసరావులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ప్రకృతితో మమేకమవుతూ నేల, నీరు, చెట్లు తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన భారతీయ సంస్కృతి గొప్పదనమని, సంస్కృతి, సంప్రదాయాలతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు నాణ్యమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వివిధ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు వాడటం వలన వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, నీరు కలుషితం అవుతుందని, ప్రజల ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిపారు. మట్టి విగ్రహాలు వాడటం వలన పర్యావరణ కాలుష్యం ఏర్పడదు, నీరు కలుషితం కాదు, ఆరోగ్యంపై చేడు ప్రాభావం ఏర్పడదని కావున సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగు శ్రీలత, ఉష, చెరుకూరి వసంత, ఈలప్రోలు ప్రశాంత్, బత్తుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణం

**- కనుల పండుగగా భవన నిర్మాణ శంకుస్థాపన**
**- హాజరైన స్థానిక శాసనసభ్యులు, పట్టణ పుర ప్రముఖులు**





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 28/ అక్షరం న్యూస్ :** సేవ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితుల సంరక్షణార్థం సేకరించిన విరాళాలతో అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్మించ తలపెట్టిన మల్టీపర్పస్ భవన నిర్మాణ శంకుస్థాపన వేడుక బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ దంపతులతో పాటు, మరి కొంతమంది పట్టణ ప్రముఖులు పూజలో కూర్చొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక మంత్రాలను పఠించారు. సాంప్రదాయ బద్ధంగా ఈ వేడుక జరిగింది. ఈ శంకుస్థాపన వేడుకకు భద్రాచలం శాసనసభ్యులు శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు పాల్గొని సేవ్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మంచి పనికి సంపూర్ణ మద్దతు తెలిపారు. పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల రాజకీయ నేతలు,గిరిజన, దళిత సంఘాల నేతలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిషనల్ కమిషనర్ వీరస్వామి, భద్రాచలం అభయాంజనేయ స్వామి టెంపుల్ కార్యనిర్వహణాధికారి సుదర్శన్ రావు, పట్టణ ప్రముఖులు డాక్టర్ సుదర్శన్ రావు దంపతులు, డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు,రోటరీ అధ్యక్షులు ధారా బాలాజీ, హరిచంద్ర నాయక్,ఆడుసుమిల్లి జగదీష్ , ప్రభాకర గుప్తా, ఎల్ఎంబి సూర్యనారాయణ,తిప్పన సిద్ధులు, చావా లక్ష్మీనారాయణ, స్పైసీ రామకృష్ణారెడ్డి,కురిచేటి శ్రీనివాసరావు, కుంజా ధర్మారావు, పూణేం కృష్ణ ,పూనెం వీరభద్రం, ముర్ల రమేష్,దాసరి శేఖర్, సేవ్ భద్రాద్రి కమిటీ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, ఎస్.కె అజీమ్, చారు గుళ్ళ శ్రీనివాస్, పరిమి సోమశేఖర్,గాదె మాధవరెడ్డి, జలగం చంద్రశేఖర్, పి. మునికేశవ్, కుంచాల రాజారాం, సంతోష్ , అల్లం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో దిక్కులేని పశు వైద్యశాల




**- వైద్యాధికారి లేకపోవడం పట్ల వైద్యశాలను ముట్టడించిన గొర్రెల కాపర్లు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 28/ అక్షరం న్యూస్:** దమ్మపేట మండల కేంద్రంలోఅత్యధిక శాతం యాదవ సంఘ సోదరులు గొర్రెలకు కాపరులుగా జీవనం సాగిస్తూ జీవిస్తున్నారు. తమకు తెలిసిన జీవనోపాధి గొర్రెలు మేకలు పెంపకం అని అటువంటి స్థానిక పశు వైద్యశాల నందు ఎటువంటి వైద్యం అందించే దిక్కు లేదని స్థానిక యాదవ సంఘం నాయకులు, పశు వైద్యశాలను ముట్టడించారు. ఈ విషయం పట్ల యాదవ సంఘం నాయకులు నీలి పాలసత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి దమ్మపేట మండల కేంద్రంలోని పశువైద్యశాలకు వైద్యాధికారి నీ నియమించలేదని,ప్రస్తుతం మూడు వైద్యశాలలకు ఒక్కరినే అధికారినిగా నియమించడం సరియైన సమయంలో స్థానికంగా అందుబాటులో లేకపోవడం అకాల వర్షాల కారణంగా గొర్రెలకు, పశువులకు వైద్యం సకాలంలో అందక పశువులు, మేకలు గొర్రెలు రోగాల గురి అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ప్రత్యేక వైద్య అధికారిని నియమించాలని స్థానికంగా ఉండేలా చూడాలని, అందుబాటులో ఉండాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దమ్మపేట మండల వ్యాప్తంగా యాదవ సంఘం తరపు నుండి భారీ ధర్నాలు చేయవలసి వస్తుందని ఆయన తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక యాదవులు. గాయం చెన్న, తట్టి కోళ్ల వినోదు, పాకనాటి శ్రీనివాసరావు, గోళ్ళ గోపికృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ వర్శిటీలో అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య...

**- డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం...**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** డా. బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో,
పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ , ఎస్అర్ అండ్ బిజిఎన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్. అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ నాక్ - ఎ గ్రేడ్ ని సాధించిందని ఆయన అన్నారు. డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ వృత్తుల్లో పనిచేస్తూ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు, ఫీజులు, కోర్సుల వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. www.braouonline.in లేదా www.braou.ac.inలో వివరాలు పొందవచ్చని ఆయన అన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు తెలిపారు. పూర్తి సమాచారం, సందేహాల నివృత్తి కోసం సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని ఆయన అన్నారు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయిన వారు 2015-16 నుంచి 2023-24 వరకు అడ్మిషన్లు పొంది ఉంటే వారు కూడా ఫీజులు చెల్లించేందుకు ఈనెల 31 వరకు గడువు ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం

**- నేషనల్ స్పోర్ట్స్ డే...**




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** బుధవారం సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మం నందు రాష్ట్ర క్రీడల శాఖ ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ అద్వర్యంలో ఈ నెల 29, గురువారం హాకీ లెజెండ్ "శ్రీ మేజర్ ధ్యాన్ చంద్" జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల యందు పనిచేస్తున్న సిబ్బందికి 13 క్రీడాంశాలలో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా యువజన, క్రీడల అధికారి, తుంబూరు సునీల్ రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టీఎన్జివోస్ అడ్ హాక్ కమిటి వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాల్గో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు బిక్కు, కోచ్ లు యం.డి. గౌస్, యం.డి. అక్బర్ అలీ, యం.డి. మతిన్, పరిపూర్ణ చారి, సురేష్, సాంబ మూర్తి, హరీష్, కైలాష్, జైనబ్ తస్లిం, చంద్రకాంత్, నగేష్, జిల్లా యువజన క్రీడల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రీడా పోటీలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు, పురుషులు, 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. గురువారం " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా బుధ, గురువారాల్లో జరుగు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు.






## నేడు అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్) ఖమ్మం:** జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి చంద్రుగొండ మండలంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు అశ్వారావుపేటలో చెక్కులను అందజేస్తారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో లబ్ధి చేకూర్చనున్నారు. ఆ తర్వాత ఎంపీ రఘురాం రెడ్డి ఖమ్మంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులకు అందుబాటులో ఉంటారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609